Vol/సంపుటి: 1 | No./సంచిక: 320 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 19 జూన్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

పడవ ప్రమాదం.. 80 మంది మృతి

- 700 మందితో మధ్యధరా సముద్రంలో పడవ బోల్తా
- గల్లంతైన వారిలో 300 మందికిపైగా పాకిస్థానీలే
- ప్రమాదం బారినపడిన 298 మంది చిన్నారులు
- బాధిత కుటుంబాలకు పాక్ ప్రధాని సంతాపం

2 లో..

ద్వారంపూడి.. నిన్ను గెలవనివ్వను

- కాకినాడలో వారాహి యాత్ర
- పవన్ కల్యాణ్ బహిరంగ సభ
- ఎమ్మెల్యే ద్వారంపూడిపై నిప్పులు చెరిగిన జన సేనాని

కాకినాడ జూన్ 18(యదార్థవాది)జన సేనాని పవన్ కల్యాణ్ వారాహి విజయ యాత్ర సందర్భంగా కాకినాడలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ద్వారంపూడి ముఖ్యమంత్రి అండ చూసుకుని అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నాడని మండిపడ్డారు. ద్వారంపూడి వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే గోదావరి జిల్లాలకు తానే ముఖ్యమంత్రి అన్నట్టుగా ఉందని విమర్శించారు. "ఇదే ప్రాంతానికి చెందిన అగ్నికుల క్షత్రియుడు, మత్స్యకార వర్గానికి చెందిన సత్యలింగ నాయకర్ 1800 సంవత్సరంలోనే బర్మా వెళ్లి బాగా డబ్బు సంపాదించి, ఆ డబ్బు ఇక్కడికి తీసుకువచ్చి ఓ ట్రస్టు స్థాపించి అన్ని కులాల వారికి కాలేజీలు స్థాపించాడు. ఆ స్థలాలను కూడా ఈ ద్వారంపూడి కొట్టేశాడు. ఏ మూలకు వెళ్లినా ఈ ఎమ్మెల్యే దోపిడీ కనిపిస్తుంది. ఈ రౌడీ, గూండా చంద్రశేఖర్ రెడ్డికి చెబుతున్నాను... ఈసారి ఎన్నికల్లో నిన్ను గెలవనివ్వను. ఇక్కడికే వచ్చేశా... మంగళగిరిలోనే ఉంటా. ఏ గూండా వస్తాడో రమ్మనండి... చూసుకుందాం" అంటూ పవన్ కల్యాణ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ద్వారంపూడి, గుర్తుపెట్టుకో నీ పతనం మొదలైంది. నీ సామ్రాజ్యం కూల దోయుకపోతే నా

మిగతా 2లో..

తాగొద్దన్నందుకు.. నిద్రిస్తున్న దంపతులకు నిప్పు

అనంతపురం జూన్ 18(యదార్థవాది)అనంతపురం జిల్లా తాడిపత్రిలో దారుణం జరిగింది. నిద్రిస్తున్న వారిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన దుండగులు దంపతులతో పాటు మరో అమ్మాయికి తీవ్ర గాయాలు అరుబయట నిద్రిస్తున్న దంపతులపై ఓ వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటన అనంతపురం జిల్లా సజ్జల దిన్నెలో చోటు చేసుకుంది. మద్యం తాగొద్దని హెచ్చరించి నందుకు బాధితుల సమీప బంధువే ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో మరో అమ్మాయి కూడా

మిగతా 2లో..

AADHAAR UIDAI

ఆధార్ అప్ డేట్ సెప్టెంబర్ 14 వరకు పొడిగింపు

అనంతరం నిర్ణీత రుసుముతో అప్ డేట్ చేసుకునే వీలు

న్యూఢిల్లీ జూన్ 18(యదార్థవాది) పదేళ్లు దాటిన ఆధార్ కార్డులు అప్‌డేట్ చేసుకునేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) గడువు

మిగతా 2లో..

తగ్గని ఎండలు

- యూపీ బీహార్ లో వంద మంది మృతి
- మృతుల్లో 60 ఏళ్లు పైబడిన వారే ఎక్కువ
- వడ గాలులకు అనారోగ్యాల బారిన పడుతున్న జనం

2 లో..

అవసరమైతే బీఆర్ఎస్ పథకాలు కొనసాగిస్తాం

ధరణిలో మార్పులు చేసి.. సమస్యలు లేకుండా చేస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థులను కేసీఆరే నిర్ణయిస్తారు
- గెలిచాక బీఆర్ఎస్‌కి ఆ నేతలు
- బీజేపీ నుండి ఏ ఒక్కరూ బయటకు వెళ్లరు
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సవాల్
- కేసీఆర్‌పై బండి సంజయ్ విసుర్లు

హైదరాబాద్ జూన్ 18 (యదార్థవాది) బీజేపీ అధికారంలో కొస్తే కేసీఆర్ సర్కార్‌లోని మంచి పథకాలు కొనసాగిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులను కూడా కేసీఆరే నిర్ణయిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. 30 మంది అభ్యర్థుల జాబితాను ఆయనే సిద్ధం చేశారని చెప్పారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన వాళ్లు తర్వాత బీఆర్ఎస్ లో చేరుతారని ఆరోపించారు. బీజేపీ నుంచి ఏ ఒక్కరూ బయటకు వెళ్లరని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా 'టిఫిన్ బైటక్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. "తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారు. అభివృద్ధి నిధులపై సీఎం చర్చకు వస్తారా? తెలంగాణ అభివృద్ధిపై చర్చకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వస్తారు. పరేడ్ గ్రౌండ్‌లో చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. మహిళల దుస్తుల మీద కాకుండా.. ఉగ్రవాదుల మీద దృష్టి పెట్టాలని మంత్రి మహమూద్ అలీకి బండి సంజయ్ సూచించారు. అసలు మహమూద్ అలీ హోంమంత్రి అని ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. మహిళలు గాజులు, బొట్టు పెట్టుకుంటే తీసేసినప్పుడు వీళ్లు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు వస్తే కేసీఆర్‌కు వణుకని అన్నారు. "మేం అధికారంలోకి వస్తే కేసీఆర్ సర్కార్‌లోని మంచి పథకాలు కొనసాగిస్తాం. ధరణి మంచి పథకమే కానీ కేసీఆర్ కుటుంబానికి ఆసరాగా మారింది. ధరణిలో మార్పులు చేసి కొనసాగిస్తాం" అని చెప్పారు. హైదరాబాద్ దేశ రెండో రాజధానిపై పార్టీలో చర్చిస్తామని, తెలంగాణకు ఏది మంచో అదే చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

1.4 లక్షల మందికి గ్రీన్ కార్డు

21 నుంచి 24 వరకు అమెరికాలో మోడీ పర్యటన.. గ్రీన్ కార్డు నిబంధనలను సడలించిన అగ్రరాజ్యం

న్యూఢిల్లీ జూన్ 18 (యదార్థవాది) అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 21 నుంచి 24 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ముంగిట అగ్రరాజ్యంలో గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్న ఐటీ ఉద్యోగులు, భారతీయులకు అమెరికా ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్రీన్ కార్డు అర్హత నిబంధనలను బైడెన్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం సడలించింది. ఈ నేపథ్యంలో గ్రీన్‌కార్డు అర్హత నిబంధనలను అమెరికా సడలించడం గమనార్హం. గ్రీన్‌కార్డు ద్వారా వలసదారులకు అమెరికాలో శాశ్వత నివాసానికి అనుమతి లభిస్తుంది. వలసల చట్టం ప్రకారం ఏటా సుమారు 1.4 లక్షల గ్రీన్‌కార్డులను అమెరికా జారీ చేస్తోంది. ఏదైనా ఒక దేశానికి చెందిన వ్యక్తులకు వాటిలో ఏడు శాతం మాత్రమే లభిస్తున్నాయి.

కాంగ్రెస్‌లోకి నేతల క్యూ

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కూడా జంప్..!
- అనుచరులతో రహస్య భేటీతో ఊపందుకున్న ప్రచారం
- బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న మహేందర్ రెడ్డి

2 లో..

నఖిలీ ఫింగర్ ప్రింట్‌లతో కార్మికుల జీతాలు స్వాహా

- పోలీసులకు పట్టుబడినా తీరు మార్చుకొని ఎస్ఎఫ్ఏలు
- వాటాల మోజులో కళ్ళు మూసుకున్న జిహెచ్ఎంసి
- గోషామహల్ సర్కిల్ -14లో అవినీతి దందా

2లో..

117 వారాలుగా అన్నదానం

సంగెం చారిటబుల్ ట్రస్ట్ నేత సుధీర్ కుమార్

ఆదిలాబాద్ జూన్ 18 (యుదార్థవాది) సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ వద్ద నిరుపేదలకు చేస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ ఆదివారంతో 117 వారాలకు చేరుకుంది. ఈ బృహత్తర కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని నిర్వాహకులు సుధీర్ కుమార్ సంగెం తెలిపారు. ఆదివారం నాటి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రాజయ్య పాల్గొని పేదలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, నలీమ్, శుభాష్, శేఖర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ మృతి

మొదటిపేజీ తరువాయి..

గుర్తించబడ్డ తెలుగోళ్లంది. ఈ క్రమంలో ఆయన రక్త విరోచనాల బారినపడ్డారు. ఆయన్ను గాంధీ ఆసుపత్రిలో చేర్చగా, వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. రాకేశ్ మాస్టర్ సినీ కొరియోగ్రాఫర్ గా కొన్ని వందల సినిమాలకు నృత్య రీతులు సమకూర్చారు. రాకేశ్ మాస్టర్ మృతితో పలువురు వినోద రంగం శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో అగ్రశ్రేణి కొరియోగ్రాఫర్ గా ఉన్న శేఖర్ మాస్టర్ కూడా రాకేశ్ మాస్టర్ శిష్యుడే.

పడవ ప్రమాదం.. 80 మంది మృతి

న్యూఢిల్లీ జూన్ 18 (యదార్థవాది) దాదాపు 700 మంది వలసదారులతో వెళ్తూ మధ్యధరా సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన వారిలో 300 మంది క్షిప్తిగా పాకిస్తానీలే ఉన్నట్లు తాజాగా వెలుగైంది. అంతేకాదు, ప్రమాదానికి గురైన బోటులో 200 మందికిపైగా చిన్నారులు కూడా ఉన్నారని తెలుస్తోంది. లిబియా నుంచి వలసదారులతో బయలుదేరిన ఈ పడవ బుధవారం బోల్తాపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 79 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. 12 మంది పాకిస్తానీలు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదంలో వందలాదిమంది గల్లంతు కాగా, వారిలో 300 మందికిపైగా పాకిస్తానీలు ఉన్నట్లు తేలింది. ఈ ప్రమాదంలో 298 మంది చిన్నారులు అదృశ్యమైనట్లు పాకిస్తాన్ మీడియా పేర్కొంది. ప్రమాదంపై పాక్ ప్రధాని షేహాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆహారీ గల్లంతైన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాకిస్తాన్ ఖాతీయుల అక్రమ రవాణాకు కారకుడిగా భావిస్తున్న వ్యక్తిని కరాచీ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు. ఆజర్‌బైజాన్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తాగొద్దన్నందుకు.. నిద్రిస్తున్న
దంపతులకు నిప్పు

మొదటిపేజీ తరువాయి..

స్వల్పంగా గాయపడింది. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం నల్లబరిమెల్ల గ్రామంలో తమానుష ఘటన చోటు చేసుకుంది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న భార్యభర్తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటనలో దంపతులతో పాటు నిమిషంలోనే నిద్రిస్తున్న మరో బాలికకు కూడా మంటలు అంటుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లనూరు మండలం వేములపల్లెకు చెందిన లక్ష్మదేవి, కృష్ణమేడి దంపతులు గత కొన్నేళ్లుగా తాడిపత్రి పరిధిలోని నల్లబరిమెల్ల వద్ద ఉన్న ఓ మామిడి తోటలో కాపలాదారులుగా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. అదే పరిధిలో పీరి సమీప బంధువు రమేశ్ రెడ్డి కూడా పని చేస్తున్నాడు. అయితే ఇటీవల రమేశ్ రెడ్డి మద్యానికి బానిస్ అయ్యాడు. నిత్యం మద్యం తాగుతూ తరచూ లక్ష్మదేవి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధిస్తున్నాడు. మద్యం అలవాటు మానుకోవాలని హితవు పలికాడు. అంతే కోపోద్రిక్తుడైన రమేశ్ రెడ్డి.. అతని అయిత నిద్రిస్తున్న లక్ష్మదేవి, కృష్ణమేడి దంపతులపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనలో లక్ష్మదేవి, కృష్ణమేడితో పాటు వారికి సమీపంలోనే పడుకొని ఉన్న పూజిత అనే బాలికకు మంటలు అంటుకున్నాయి. భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలు కాగా బాలిక స్వల్ప గాయాలతో బయటపడింది. ఘటనస్థలమైన స్థానికులు వెంటనే మంటలు ఆర్పేసి ముందుగా వారిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరిస్థితిని వైద్యులు వారి ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందని చెప్పటంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల వాంగ్మూలం సేకరించి విచారణ చేపట్టారు.

తగ్గని ఎండలు

న్యూఢిల్లీ జూన్ 18 (యదార్థవాది) జూన్ నెల మూడో వారంలోకి అడుగుపెడుతున్నా ఎండల తీవ్రత ఇంకా తగ్గలేదు. ప్రధానంగా ఉత్తర భారతంలో రోజురోజూకీ ఉష్ణోగ్రత 40 డిగ్రీల కిందికి దిగి రావడంలేదు. కొన్నిచోట్ల 43 డిగ్రీల టెంపరేచర్ నమోదవుతోంది. ఉత్తరప్రదేశ్, బీహార్ లలో ఎండల తీవ్రతకు చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారు. గడిచిన మూడు రోజులలోనే యూపీ, బీహార్ లో చాలా మంది చనిపోయారని అధికారులు వెల్లడించారు. ఇందులో 60 ఏళ్ళ పైబడిన వారే ఎక్కువని చెప్పారు. ఎండ తీవ్రత, వడగాలులకు డీహైడ్రేషన్, జ్వరం, రయోదయ తదితర అనారోగ్య సమస్యలతో అసుపత్రులకు జనం కూ కడుతున్నారు. ఎండల తీవ్రత కారణంగా బారితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని బాలియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ జయంత్ కుమార్ మీడియాకు వెల్లడించారు. సాధారణ అనారోగ్యాలతో పాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోందని అన్నారు. బయట ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల శరీరంలో లిండరేటర్ ను ల్యాలెన్స్ చేయడానికి వివిధ అవయవాలపై ఒత్తిడి పెరుగుతుంది, ఫలితంగా బాలి పరిశీరు దెబ్బతిని ప్రమాదం ఉందని చెప్పారు. గుండె, తీవ్రిపితిస్థలు, కిడ్నీలు తరిచర అవయవాలపై ఒత్తిడి పెరుగుతుందని, ఇది హార్ట్ ఎటాక్ సహా ఆర్గన్ ఫెయిల్యూర్ కు దారితీయొచ్చని హెచ్చరించారు. కాగా, ఎండల తగ్గకపోవడంతో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వేసవిలు పెంచుకున్నట్లు బీహార్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 24 వరకు సెలవులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

జరిగిందని, పరామర్శించేందుకు ఓ జనసేన్ అధికారి వచ్చారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన ఇప్పటికీ ఎక్కడో నర్సినలోనే ఉన్నట్లు చెప్పారు. ఆయన తీరు చూస్తే ఏదో విషయం చెప్పాలనుకుంటున్నట్లుగా అని పించిందని పేర్కొన్నారు. "ఆ జనసేన్ అధికారి నా వద్దకు వచ్చారు. మీకు విషయం చెబుదామనుకుంటున్నాను అన్నారు. ఏంటండీ అని అన్నాను. మీరు గానీ, మీ ఫ్యామిలీలో ఎవరైనా గానీ రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఉందా? అని అడిగాడు. అప్పటివరకు మాకు రాజకీయ పార్టీ గురించి ఆలోచనే లేదు. లేదండీ... మాకు అలాంటి ఆలోచనేమీ లేదు అని చెప్పాను. ఎందుకలా అడుగుతున్నారు అని ఆ జనసేన్ అధికారిని అడిగాను. దాంతో ఆయన... నాట్లు మీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు అని చెప్పారు. నిన్ను, మీ అన్నయ్యను పిల్లలను టార్గెట్ చేస్తున్నారు అని వెల్లడించారు" అంటూ పవన్ నాటి ఘటనను వివరించారు.

ఇతర హీరోల అభిమానులు కూడా జన సేవకు అండగా నిలవాలి

కాకినాడ సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ యువతను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. యువత సినిమాను, రాజకీయాలను వేరు చేసి చూడాలని పిలుపునిచ్చారు. తాను కోరుకునేది ఇదేనని తెలిపారు. సినిమాల్లో ఉండే అభిమానం వేరు, రాజకీయం వేరు అని స్పష్టం చేశారు. నన్ను చంపేస్తామని రకరకాలుగా బెదిరిస్తుంటారు... అయినప్పటికీ ప్రజల కోసం దశాబ్ద కాలంగా పాటుపడుతున్నానని వెల్లడించారు. యువత కులాన్ని దాటి చూడకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వ నాశనం అయిపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇతర హీరోల అభిమానులు కూడా నాకు అండగా నిలవాలి. మహేశ్ బాబు, ప్రభాస్, ఎన్టీఆర్, చిరంజీవి, రామ్ చరణ్, పవిత్రజనను నేను కూడా అభిమానిస్తాను. చిత్ర పరిశ్రమ అంటే నొక్కు డినే కాదు... మేం అందరం కలిస్తేనే చిత్ర పరిశ్రమ. మహా అయితే నేను ఏడాదికి ఒకట్రెండు సినిమాలు చేస్తానేమో. ఇవాళ హీరోలందరి అభిమానులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి జనసేనను మద్దతు ఇవ్వండి. భవిష్యత్ కోసం ముందడుగు వెయ్యండి" అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

నఖిలీ ఫింగర్ ప్రింట్ లతో
కార్మికుల జీతాలు స్వాహా

హైదరాబాద్ జూన్ 18(యదార్థవాది) జీసీఎఫ్ఎంసి సర్కిల్ -14 గోపాలమహల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్(ఎస్ఎఫ్ఏ) అవినీతికి అడ్డుకట్ట పడటం లేదనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఇటు ప్రభుత్వం, అటు జీసీఎఫ్ఎంసి ఉన్నతాధికారులు క్షీణిస్తాయి పారిశుద్ధ్య విభాగంలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్న ఈ సర్కిల్ లో పనిచేస్తున్న కొంతమంది ఎస్ఎఫ్ఏలు మాత్రం తమ పద్ధతిని ఏమాత్రం మార్చుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా ఈ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఎస్ఎఫ్ఏలు దుశ్చాకేట్ ఫింగర్ ప్రింట్ సహాయంతో పారిశుద్ధ్య కార్మికుల తక్కువ జీతాలు స్వాహా చేస్తున్నట్లు తెలిసింది. సమయానికి విధులకు రాని కార్మికులు, నెలల తరబడి విధులకు హాజరు కాని కార్మికుల సంబంధించిన నకిలీ వేలి ముద్రలను సరిచేసి ఎస్ఎఫ్ఏలు తయారు చేసి బయోమెట్రిక్ మిషన్ పై హాజరు వేస్తూ అక్రమంగా పాల్పడుతున్నట్లు తెలిసింది. మైనం, పెనికార్ సహాయంతో వీరు కార్మికుల నకిలీ వేలి ముద్రలు తయారుచేసి, వాటి సహాయంతో బయోమెట్రిక్ మిషన్లపై హాజరు వేస్తూ వారి తాలూకు జీతం డబ్బులను దండుకుంటున్నట్లు తెలిసింది. కొంతమంది కార్మికులు సైతం సరిగా ఎస్ఎఫ్ఏలతో లాలూచీపడి విధులకు హాజరు కాకుండా సగం జీతం తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న సరిగా ఎస్ఎఫ్ఏలు అవినీతి అక్రమాల పాల్పడుతున్నట్లు ఖజానాకు భారీగా గండి పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమాలకు తెగబడుతున్న ఎస్ఎఫ్ఏలు సరిగా సర్కిల్ ఏపిఎంసి-8, కోళ్ళవీధిలో కూడా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కొంతమంది ఎస్ఎఫ్ఏలు ఈ సర్కిల్ పరిధిలో ఎస్ఎఫ్ఏ గా పని చేసిన వెంకట్ రెడ్డి నకిలీ వేలిముద్రలతో కార్మికుల జీతాలు స్వాహా చేస్తున్నట్లు గుర్తించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అతడిని అరెస్టు చేశారు. తాజాగా ఇదే సర్కిల్ పరిధిలోని ఆగాపర ప్రాంతంలో ఎస్ఎఫ్ఏగా పనిచేస్తున్న నళినానాయుడు విధులకు రాని కార్మికులకు సంబంధించిన సింథటిక్ ఫింగర్ ప్రింట్స్ సహాయంతో బయోమెట్రిక్ మిషన్ పై హాజరు వేస్తూ డబ్బులు స్వాహా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సమాచారం అందుకున్న కుటుంబరా పోలీసులు అతడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ఐదు దుశ్చాకేట్ ఫింగర్ ప్రింట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సర్కిల్ పరిధిలో నకిలీ ఫింగర్ ప్రింట్ లతో మోసాలకు పాల్పడుతూ పరుసగా ఎస్ఎఫ్ఏలు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులకు రెడ్ అండ్ పట్టుబడుతున్న అధికారులు దీనిని సీరియస్ గా తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్‌లోకి నేతల క్యూ

హైదరాబాద్ జూన్ 18 (యదార్థవాది)ఈ నెలలో కాంగ్రెస్‌లోకి పలువు వర్గం కొనసాగనుంది. పొంగులేటి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కుచుళ్ల దామోదర్ రెడ్డి చేరిక ఖాయమవ్వగా, దామోదర్ రెడ్డి కూడా రానున్న రెండు నెలల్లో హస్తం గూటిలో చేతలనే వార్తలు వస్తున్నాయి. ఈ ప్రచారం వేళ అనుచరులతో ఆయన కీలక సమావేశం నిర్వహించడం బలం చేకూరుస్తోంది. తెలంగాణ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో పరిణామాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. మరో ఐదు నెలల్లో ఎన్నికలు జరగనుండటం, అక్టోబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ రానుండని వార్తలతో టీ పొలిటిక్స్ కీలక మలుపులు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ఎన్నిల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకోవడం, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇవ్వనుందనే అంచనాలతో పొన్నం గూటికి చేరేందుకు నేతలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకోగా తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కూడా అదే బాటలో నడవనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తనిపారం తన ముఖ్య అనుచరులతో పట్నం మహేందర్ రెడ్డి రహస్య సమావేశం నిర్వహించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌లో పదుతున్న ఇబ్బందులు, రానున్న ఎన్నికల్లో టికెట్ అంశం గురించి చర్చించినట్లు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మహేందర్ రెడ్డికి టికెట్ దక్కదనే ప్రచారం ఉంది. గత ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డిపై ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రోహిత్ రెడ్డి గురూ గుంటికి చేరుకోవడం, అతడికి కేసీఆర్ అండదండలు ఉండటంతో.. మహేందర్ రెడ్డికి సీటు రావడం కష్టంగా మారింది. పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ అధిష్టానం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో మహేందర్ రెడ్డి పార్టీపై గుర్రుగా ఉన్నారు. దీంతో ఆయన పార్టీ మారకారనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. గతంలో బీజేపీలో చేరారనే ఊహగానాలు కూడా వినిపించాయి. కానీ తనకు బీజేపీలో చేరే ఉద్దేశం లేదని ఆయన క్లారిటీ ఇవ్వడంతో.. ఆ వార్తలకు చెక్ పడినట్లైంది. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 22న కాంగ్రెస్‌లో చేరుతున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుచుళ్ల దామోదర్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ తరుణంలో పట్నం మహేందర్ రెడ్డి రహస్య సమావేశం నిర్వహించడం కీలకంగా మారింది. ఇప్పుడు కాకపోయినా ఎన్నికలకు ముందైనా పట్నం మహేందర్ రెడ్డి బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యే అవకాశాలు లేకపోలేదని టాక్ వినిపిస్తోంది. మహేందర్ రెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో తాండూర్ నుంచి పోటీ చేసి ఓడిపోగా.. 2019లో అయనకు ఎమ్మెల్సీగా అవకాశం వచ్చింది. ఆయన తమ్ముడు పట్నం నరేందర్ రెడ్డి ప్రస్తుతం కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

నేర ప్రవర్తన మార్చుకోకపోతే పిడి యాక్ట్

సీపి కె జగదీష్

సుల్తానాబాద్ జూన్ 18(యదార్థవాది) సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సభ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జగదీష్ మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబ స్థితిగతులను గురించి ఆరీ తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ వారిపై, దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, వీరిపైన పిడి యాక్ట్ ఓట్టింపుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని మైక్రోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉండటం కాంట్టి వారి కదలికలు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఆదివారం గతంలో లో చట్టవ్యతిరేక కమ్రిను కార్యక్రమాలు పాల్పడి పలు నేరాల్లో పాలుపుచుకున్న వ్యక్తుల పై రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరిగిందని అలాగే ప్రస్తుతం కోర్టులో ట్రయల్ నడుస్తున్న రౌడీ షీట్లకు శిక్షలు పడేలా చూస్తామని, మునుపు చర్యలో భాగంగా రౌడీ షీటర్స్ ని ఏమ్మార్వో ముందట బైండోవర్ చేయడం జరుగుతుందని సీఐ కే జగదీష్ తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఎసిఐ బిజేందర్, ఎస్ఐ పొత్కపల్లి రామకృష్ణ, జూపల్లి ఎస్సై వెంకట కృష్ణ, కాల్వ శ్రీరంగాపూర్ ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఆధార్ అప్ డేట్
సెప్టెంబర్ 14 వరకు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

పొదిగించింది. ఈమేరకు సంస్థ సీఈవో ప్రకటన విడుదల చేశారు. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడం కోసం మార్చి 15 నుంచి మొదలైసారిగా అవకాశం కల్పించింది. నాలుగు నెలల పాటు ఉచితంగా అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. యూఐడీఏ ఇచ్చిన నాలుగు నెలల గడువు ఈనెల 14తో ముగిసింది. దాంతో, ఆధార్ నమోదుల చేసుకోని వారంతా అందోళన కు గురయ్యారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 14 వరకు గడువు పొదిగిస్తూ యూఐడీఏ తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఆ గడువు దాటినే అనంతరం విధిగా డబ్బులు చెల్లించి, సమీపంలోని కోవాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. యూఐడీఏ నిబంధనల మేరకు మై ఆధార్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌లలో కూడా సమీపంలో చుసుకే అవకాశాన్ని కల్పించింది. పేరు, పుట్టిన తేదీ, చిరునామాతో పాటు ఆంజాగా దిగిన ఫోటోను కూడా అప్‌లోడ్ చేసుకునే వీలుంది.

మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరం
ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దపల్లి, జూన్ 18 (యుదార్థవాది): ప్రభుత్వం సరఫరా చేసే మిషన్ భగీరథ నీరు ఆరోగ్యానికి గొప్ప వరమని, తద్వారా చేసిన నాణ్యమైన నదీ జలాలను ప్రతీ ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అదివారం అంతర్గం ముర్రుబోలోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద నిర్వహించిన తెలంగాణ మంచినీళ్ళ పండుగ దినోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ★ తో కలిసి పాల్గొన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం దాదాపు ప్రతి ఇంటికి సరఫ్రేత్తగానీటిని సరఫరా అందరపు రూపొందించిన వీడియో, మురుగు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా తద్వి చేసిన నీటి సరఫరా అసుసరించే విధానం పై రూపొందించిన వీడియోలను ప్రదర్శించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ, గతంలో ఆగానీటి కోసం భోరింగులు, బావుల చుట్టూ తిరిగి చాలా ఇబ్బందులకు గరయ్యామని, నేడు సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తద్వి చేసిన గోదావరి, కృష్ణ నది జలాలు అందించాలని ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనిని పూర్తి చేయడంలో అధికారులు, సిబ్బంది పోషించిన పాత్ర అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో అనే అవరోధాలు చల్లువుటికే వాటిని పరిష్కరిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూవిజయవంతంగా ఇంటింటికీ త్రాగునీరు సరఫరా చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడికే ఏటవి మయం అవుతుందని శాపాలు పెట్టిన వారు ఆశ్చర్య పోయే విధంగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఇంటింటికీ త్రాగునీరు అందిస్తుందని అన్నారు. గతంలో చేసిన కాలంలో గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తే భాళీ బిందెల ప్రదర్శనలు , నిరసనలు ఉండేవని, నేడు వాటిని పూర్తి స్థాయిలో తొలగించి మని, ఇంత పెద్ద వ్యవస్థ నిర్వహణ సమయంలో చిన్న, చిన్న ఇబ్బందులు వస్తే దానిని దూరదృంలో చూసి వారు గత దుర్మర పరిస్థితులను గుర్తుంచుకోవాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో తెలంగాణ మంచి నీటి పంచగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 2014 కంటే ముందు గ్రామాల్లో పరభక్తిస్తే భాళీ బిందెల ప్రదర్శనలు, నాయకుల వాహనాలకు నీటి బిందెలు అద్దం పెట్టె వారని, జిల్లా అధికారులు ప్రత్యేక బృందాల ద్వారా బోర్లను పరిశాలు చేసి సరఫరా చేసేవారని అన్నారు. గతంలో ప్రజలు బోర్ నీరు త్రాగడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడేవారని, నీటి సంభమిత వ్యాధులతో ప్రజలు అలమటించేవారని, వీటికి శాశ్వత పరిష్కారం కోసం మిషన్ భగీరథ కార్యక్రమం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 2 వేల పైగా కిలో మీటర్ల పైప్ లైన్ వేసి, 321 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి తద్వి చేసిన ఘనత ఆగానీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతాకి నీటి పంపింగ్ చేసి గ్రామీణ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని అన్నారు. జిల్లాలోని గ్రామాలలో అంతర్గత పైప్ లైన్ పూర్తి చేసి నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. వేసంలో మరే రాష్ట్రంలో కూడా ఇంటింటికి నల్లాల ద్వారా తద్వి చేసిన నదీ జలాల సరఫరా చేయడం లేదని, పేద ప్రజలపై సీఎం కేసీఆర్ కు ఉన్న చిత్తడ్డి, ప్రేమకు నిదర్శనం మిషన్ భగీరథ కార్యక్రమమని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే గా లోయర్ మానేర్ డ్యాం నుంచి త్రాగునీరు అందించిన సీఎం కేసీఆర్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు జిల్లాలో ప్రజాప్రతినిధులు, పాఠశాల లు విద్యార్థులకు ముర్రుబోల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను సందర్శింపజేసి నీటి శుద్ధి చేసే ప్రక్రియ వివరించడం జరిగింది.

2023 లో తమ విద్యార్థుల అద్భుత విజయాలు సాధించటానికి కారణం ఒక గొప్ప ప్రణాళిక, క్రమబద్ధమైన పద్ధతిలో ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ వల్లనే ఇది సాధ్యమైందని సాంఘిక సంక్షేమ గురుకుల అధ్యాపక, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్.బాలరాజు అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, కరోనా భ్రమ వదిన అధ్యాపక, సిబ్బంది అందరికీ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గ దర్శనం, తోడ్పాటు వలన గురుకుల విద్యార్థుల అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని సంఘం అధ్యక్షులు సిహెచ్ బాలరాజు మరియు కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదేవిదంగా సాంఘిక సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, కార్యదర్శి రోనాల్డ్ రోజ్ కు, సంస్థ అధికారులందరికి సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం తరుపున అభినందనలు తెలియజేస్తున్నామని బాలరాజు ఆ ప్రకటనలో తెలిపారు.

నిరుద్యోగ సమస్యలపై పోరాటం

విశాఖపట్నం, జూన్ 18 (యుద్ధవాది) : అఖిల భారత యువజన సమాఖ్య ఏపిఏవైఫ్ విశాఖ జిల్లా 11వ మహాసభలు ఆదివారం అల్లివరం లో ప్రారంభమయ్యాయి.మాజీ యువజన నాయకుడు పి. చంద్రశేఖర్ సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు సమస్యలపై ఇక మోసాలపై పోరాటం చేయాలని కోరారు. ఏపిఏవైఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ పక్కనపెట్టి దేశంలో మత విద్వేష రాజకీయాలు సృష్టించి ప్రజల మానప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అలాగే దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం పెట్టడంలో బిజెపి ఆరెస్ఎస్ ఎజెండాగా మారుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపిఏవైఫ్ సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఏడాది జనవరి నెల ఒకటో తేదీన జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఎస్ వి యూనివర్సిటీ మాజీ లెక్చరర్ క్షేత్ర పాల్ జిల్లా ఏపిఏవైఫ్ జిల్లా నాయకులు అన్ని ప్రాంతాల్లో యువకులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

విశాఖపట్నం, జూన్ 18 (యుద్ధవాది) విశాఖ నగరంలో ఆదివారం పోలీసుల విధి చోట్ల పోలీసులు విధి చోట్ల విస్తృత తనిఖీలు నిర్వహించారు.ద్విచక్ర వాహనాల లైసెన్సులు ఇతర పత్రాలను తనిఖీ చేశారు.హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు జరిమానాలు విధించారు రవాణా భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా వాహనదారులను హెచ్చరించారు వాహనదారులను హెచ్చరించారు హెచ్చరించారు విశాఖ నగరంలోని మల్టిలపాలెం దాబా గార్డెన్స్ సిరివెంరం తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలను నిర్వహించారు

ఆరోగ్యానికి వరంగా మిషన్ భగీరథ నీరు
ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, జూన్ 18 (యుద్ధవాది) : మిషన్ భగీరథ ద్వారా నీటి సంక్రమిత వ్యాధులు తొలగిపోయాయి అర్థ్ కంటే నాణ్యమైన నీటిని మిషన్ భగీరథ క్రింద ఇంటింటా సరఫరా మరుగు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో నిర్వహించిన తెలంగాణ మంచి నీటి పండుగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అదివారం అంతర్గాం స్టాంట్ వద్ద నిర్వహించిన కుమార్ దీపక్ గార్ల తో కలిసి పాల్గొన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత గ్రామనీటి సరఫరా అందడంపై రూపొందించిన పీడియో, అనుసరించే విధాన పై రూపొందించిన పీడియోను ప్రదర్శించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరిమనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో తెలంగాణ మంచినీటిపండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 2014 కంటే ముందు గ్రామాల్లో పర్యటిస్తే ఖాళీ బిందెల ప్రదర్శనలు, నాయకుల వాహనాలకు నీటి బిందెలు అద్దం పెట్టె వారని, జిల్లా అధికారులు ప్రత్యేక ఖృందాల ద్వారా బోర్లను ఏర్పాటు చేసి సరఫరా చేసేవారన్నారు. గతంలో ప్రజలు బోరే నీరు త్రాగడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడేవారు, నీటి సంక్రమిత వ్యాధులతో ప్రజలు అలమటించేవారని, వీటికి శాశ్వత పరిష్కారం కోసం మిషన్ భగీరథ కార్యక్రమం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 2 వేల పైగా కిలో మీటర్ల పైప్ లైన్ వేసి, 321 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా చేస్తున్నామని అన్నారు.మిషన్‌భగీరథద్వారాఎక్కిన ప్రాంతానికి నీటి పంపింగ్ చేసి గ్రావిటీ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని అన్నారు. జిల్లాలోని గ్రామాలలో అంతర్గత పైప్ లైన్ వూర్తి చేసి నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో కూడా ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన నదీ జలాలు సరఫరా చేయడం లేదని, పేద ప్రజలపై సీఎం కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి, ప్రేమకు నిదర్శనం మిషన్ భగీరథ కార్యక్రమమని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే గా లోయర్ మానేర్ డ్యాం నుంచి త్రాగునీరు అందించిన సీఎం కేసీఆర్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు జిల్లాలో ప్రజాప్రతినిధులు,ను సందర్శించుకోని నీటి శుద్ధి చేసే ప్రక్రియ వివరించడంజరిగింది.వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాంగణంలో ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, ఏఎంసీ పిఏసిఎస్ చైర్మన్ లు,సర్పంచ్‌లు,ఎంపీటీసీ లు,వీఆర్ఏస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి,ప్లాంట్ ప్రాజెక్ట్ మేనేజర్,జిల్లా ప్రభుత్వ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగమని.. ఊరుకో ఉద్యోగ మైనా ఇవ్వలేదు

నియోజకవర్గ ఇన్ఛార్జి కేకే మహేందర్ రెడ్డి.

ముస్తాబాద్, జూన్ 18 (యుద్ధవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరెడ్డి అధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు గోవర్ధన్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్ఛార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన 30 మందికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వనించారు. రాష్ట్రంలో ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఇవ్వకి,సూకన రేషన్ కార్డులు ఇవ్వలే,రెండు పడక గదుల ఇండ్లు ఇవ్వలే,ఇంటికో ఉద్యోగం అని ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని. దళితులకు మూడు ఎకరాల భూమి లేదు. దళిత బంధు లేదు,నిరుద్యోగ భృతి లేదు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ లేదు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్,రైతులకు రుణమాఫీ చేయలేదు బిస్మిల్ కమిటీ ప్రకారము ఉద్యోగాలు నిర్వహించడం లేదని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు రెండు లక్షల ఉద్యోగాలు నిర్వహించి 500 రూపాయలకే సిలిండర్ ఇస్తామని కార్డులు ఇవ్వడం వల్లన 2600 వందల రూపాయల మద్దతు ధర కల్పించి ప్రజలందరికీ న్యాయం చేసే విధంగా పరిపాలన అందిస్తామని మహేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య రమేష్,బాదావత్ ప్రవీణ్, మాలోత్ సురేందర్,భూక్య మహేష్, సంతోష్,నరేష్,అనిల్ తులసమ్మ,పుష్పలత,మీరవ్వ, నరేష్,సురేష్, జాన్ బీమ్ నాయక్, నారాయణ,రమేష్,సాయి, సంతోష్,మోహన్,శంకర్ నాయక్, పంతులు నాయక్,రాజు,రమేష్ మహేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

తమపై హత్యా యత్నం

రంగంపేట ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డి ఆరోపణ

తిరుపతి, జూన్ 18 (యుద్ధవాది) : తిరుపతి జిల్లా,చంద్రగిరి: చంద్రగిరి మండలం పి.రంగంపేట ఎంపీటీసీ అయిన తన పైన,తన భామమిది ఉప సర్పంచ్ మోహిన్ రెడ్డి పైన హత్యాయత్నం జరిగిందంటూ ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డి ఆరోపించారు. రంగంపేట ఐస్టైండ్ సందు ఆవిరాల తన అనుచరులతో ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకరులతో మాట్లాడుతూ శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల ఫిజర్, మరొక వ్యక్తితో కలిసి తమ పైకి దుండగులను హత్య చేయటానికి పంపారని,ఇందుకోసం కొంత మొత్తం,మా ఫోటోలు వారికి ఇచ్చినని తెలిపారు. తిరుపతిలో తాము నివాసముంటున్న అపార్ట్మెంట్ కి శనివారం ముందు పరంపరోపు దుండగులు కత్తులు, పొడవాటి కర్రలు, పెట్రోలు తీసుకొని వచ్చారని తెలిపారు. వారి పొంతనలేని మాటలతో మాకు సందేహం వచ్చిందని వారిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే పారిపోయారని అందులో ఒకరు పట్టుబడ్డారని,అతనిని పోలీసులకు అప్పగించామని వివరించారు. నాగపట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 10/2లో ఉన్న 35 సెంట్లు వారు పరంపోకు పత్రమైనట్లుగా సంబంధించి దంపింగ్ యార్డ్ కు కావలసినదని అందుకోసం వారు తమపై ఒత్తిడి తెచ్చారని, అందులో భాగంగానే తమపై హత్యా ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాదు కాదు. తమ మధ్య కొందరు కలుపం పెంచే కుట్ర ఆదివారం మధ్యాహ్నం ఎంపీటీసీ బోస్ చంద్రారెడ్డి తమ పొలం దగ్గర ఉన్న ఫామ్ హౌస్ లో ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన నదీ జలాలు సరఫరా చేయడం లేదని, పేద ప్రజలపై సీఎం కేసీఆర్ కు ఉన్న చిత్తశుద్ధి, ప్రేమకు నిదర్శనం మిషన్ భగీరథ కార్యక్రమమని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే గా లోయర్ మానేర్ డ్యాం నుంచి త్రాగునీరు అందించిన సీఎం కేసీఆర్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు. అంతకు ముందు జిల్లాలో ప్రజాప్రతినిధులు,ను సందర్శించుకొని నీటి శుద్ధి చేసే ప్రక్రియ వివరించడంజరిగింది.వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాంగణంలో ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, ఏఎంసీ పిఏసిఎస్ చైర్మన్ లు,సర్పంచ్‌లు,ఎంపీటీసీ లు,వీఆర్ఏస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి,ప్లాంట్ ప్రాజెక్ట్ మేనేజర్,జిల్లా ప్రభుత్వ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లెలో మంచి నీళ్ల పండుగ

"రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ
చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, జూన్ 18 (యుద్ధవాది) దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచి నీళ్ళ పండుగను ఆదివారం మునిపల్లి మండలం భూసారెడ్డిపల్లి నీటి శుద్ధ కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,ఎమ్మెల్యేలు చింటి క్రాంతి కిరణ్, మాణిక్ రావు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరణ్య ఈశరయ్యారు. మునిపల్లి మండలం మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్రజలతో కలసి సందర్శించారు.త్రీతి ప్రజ్వలన వెలిగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పల్లె పట్టణాలలో నీళ్ల పండుగ జరుపుకోవడానికి సీఎం కేసీఆర్ సూత్రధారి అన్నారు. కేసీఆర్ లో మంచి నీటి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో నీళ్ళ పండుగ జరుపుకొంటున్నామని తెలిపారు. నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో ఎండ కాలం వచ్చిందంటే కాళీ బిందెలతో ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు అడ్డుకొని గొడవకు దిగేవారన్నారు.కానిలో ప్రజలంతా ఆనందంగా పల్లె పట్టణాలలో వెల్లిన ఖాళీ బిందెలు లేవన్నారు.సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు మహేశ్వర్ రెడ్డి,బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ గుజరాత్ లో కూడా వారం రోజులు ఒక్కసారి నీళ్ళు వస్తాయి .తెలంగాణ లో ప్రతి రోజూ మంచి అందిస్తున్నామని పే ర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు అందిస్తున్నారని తెలిపారు.నీటి సరఫరా కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.ఆగునీటి రంగంలో పట్టణాలు, పల్లెలు అనే తేడాలేకుండా ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు సరఫరా పట్టణాలు, గిరిజన తండాలలో అవే నీటిని పంపిణీ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందో ల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జహీరాబాద్ మాణిక్ రావ్ జేసీ వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో సారి పట్టాలు తప్పిన గూడ్స్

విశాఖపట్నం, జూన్ 18 (యుద్ధవాది) వాల్తేర్ డివిజన్ కే కే లైన్ పరిధి కొత్తవలస దగ్గర లో బొక్షడర యార్డ్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగీస్. యుద్ధ ప్రాతిపదికన కొనసాగతున్న పునర్నిర్మాణ పనులు. ఘటనా స్థలానికి చేరుకున్న డి ఆర్ ఎం నేతృత్వంలో సీనియర్ అధికారుల బృందం తరోజు రాత్రి విశాఖలో బయలుదేర వలసిన విశాఖపట్నం – కిరండల్ నైట్ ఎక్స్‌ప్రెస్ రద్దు. రేపు కిరండల్ లో బయలు దేరవలసిన కిరండల్ – విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ రద్దు. - తరోజు కిరండల్ లో బయలుదేరిన కిరండల్ – విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ వయా కోరాపుట్, రాయగడ, విజయనగరం మీదుగా విశాఖ చేరుకుంటుంది.

దేశం చివరి గ్రామం వరకు అభివృద్ధి

కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల

నారాయణఖేడ్/కంగ్టి, జూన్ 18 (యుద్ధవాది) జాతీయ రహదారులు దేశ ఆర్థిక గమనాన్ని మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ దని కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. ఆదివారంజహీరాబాద్ లో జన్ సంపర్క్ అభియాన్ లో పాల్గొన్న అయన మాట్లాడారు.భారత దేశపు సరిహద్దు గ్రామాల్లో కూడా అభివృద్ధి ఫలాలు అందేలా మోదీ మూశారని కేంద్ర పాడి,పశుసంవర్ధక, మత్స్య శాఖా మంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. గొరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9ఏళ్ల సేవా, సుపరిపాలన సందర్భంగా జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల జహీరాబాద్ పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా ఫైల్స్ స్టేషన్ ను సందర్శించారు. కార్యక్రమం లో ప్రముఖ సామాజికవేత్త అల్లాడి వీరేశం ఇంట్లో కేంద్ర మంత్రి ఫ్రెక్ ఫాస్ట్ చేశారు.ఈ పర్యటనలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పాల్గొని మాట్లాడారు. మోడీ హయాంలో దేశంలో మౌళిక వసతులపై భారీగా నిధులు వెచ్చించారు అని సంగప్ప చెప్పారు. తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.1.10లక్షల కోట్లు కేంద్రం ఖర్చు పెడుతోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోడీ 102వ మన్ కీ బాత్‌ను బీజేపీనెం జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ ఇంట్లో వీక్షించారు.

100వకు చేరుకున్న కాంగ్రెస్ యాత్ర

టీపీసీసీ ప్రతినిధి కౌలన్ హన్మంత రెడ్డి

కుమ్మర్లూర్, జూన్18 (యుద్ధవాది) : కుమ్మర్లూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కౌలన్ హన్మంత్ రెడ్డి ప్రతి ఇంటికి హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర చేస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు రచ్చబండలను అంకితీస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృందనితిని అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించారు రాహోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ ఎన్నికలో ప్రజలోకి వెళ్ళాలని అని సూచించారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కౌర్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్ సిద్ధనోళ్ళ సంజీవ రెడ్డి త్రిజైలం యాదవ్ సీనాజ్ తీతయ్య బీ శంకర్ ఏ మధుసూదన్ రెడ్డి ఎంపీ అంజాద్ అమృతయ్య లక్ష్మణ్ రమేష్ ఎంఎస్ చౌదరి అరవింద్ రవి గౌడ్ రమేష్ ప్రభు లక్ష్మణ్ కోటేశ్వర రావు వీతక రాజు కౌలన్ సత్య రెడ్డి ఏసుగుల సత్య రెడ్డి మాధవ్ రెడ్డి వీర బాబు మహేష్ ఎస్సన్నల వీరర్ గొంగుల సవీన్ వర్ధన్ మరియు మహిళ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

డబల్ ఇంజన్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కేంద్ర మంత్రి బి ఎల్ వర్మ

మధిర, జూన్ 18 (యుద్ధవాది) కేసీఆర్ పాలన అవినితీలో కూరుకు పోయింది ప్రధాని నరేంద్రమోదీ నాయత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్.వర్మ అన్నారు. ఆదివారం పట్టణంలోని రెడ్డి గార్డెన్ లో మహిళల సంపర్క్ యోజన సంయుక్త మోర్చా ముఖ్య నాయకులు సమావేశం మధిర నియోజకవర్గ ఆసెంబ్లీ కన్వీనర్ విలాపు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బి ఎల్ వర్మ మాట్లాడుతూ,ప్రధాని నరేంద్రమోదీ రోజుకి 18 గంటలు దేశం కోసం కష్టపడుతూ ప్రపంచ దేశాలలో ఇండియా ప్రతిష్టను పెంచారని పేర్కొన్నారు.తొమ్మిది కోట్ల మందికి ఉచితంగా గ్యాస్,13 కోట్ల మందికి ఇంటింటికీ కుళాయి,నాలుగున్నర కోట్ల మందికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన స్కీం ద్వారా ఇళ్లు నిర్మించామని చెప్పారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో దేశంలోని 10కోట్ల మంది రైతుల అకౌంట్లలో డబ్బులు వేసి,80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ ఇచ్చి అండగా నిలిచారని చేప్పొన్నారు. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 12 మంది ఎస్సీలకు స్థానం లభించిందని చెప్పారు. ఇక కెసిఆర్ పాలన అవినితితో కూరుకుపోయిందని ఆరోప ఆరోపించారు.పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, గల్ల సత్యనారాయణ, నాబా కిరడ్, రుద్ర ప్రవీన్, జిల్లా కార్యదర్శి చిరవేని సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రాచిపెద్ది నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, చంద్రశేఖర్ రెడ్డి,కుంచం కృష్ణారావు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్, జూన్ 18 (యదార్థవాది) : దశాబ్ది ఉత్సవాలులో భాగంగా మంచి నీళ్ల పండగ కార్యక్రమం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి గార్డెన్ లో జలమండలి రాజేంద్రనగర్ సెక్టార్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న మేనేజర్ రాంనర్సింహ రెడ్డి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మైలార్దేవపల్లి డివిసన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం గోల్కొండ ఉపేందర్ చంద్రశేకర్ అనిల్ కుమార్ తదితరులు.

శక్తి కేంద్రంలో.. మన్ కీ బాత్ వీక్షించిన నేతలు

రాజేంద్రనగర్, జూన్ 18 (యదార్థవాది) : సర్కిల్ పరిధి అత్తాపూర్ డివిజన్ పరిధిలో లాల లాజపథ్ రాయ్ శక్తి కేంద్రం తేజస్వి నగర్ లో రాచూరి రాజశేఖర్ బీజేపీ అధికార ప్రతినిధి శక్తి కేంద్రం ఇంఛార్జి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 103వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సంతోష్ కొలేకర్ అంకుర్ బన్సల్ రంధీర్ సింగ్ రామమూర్తి యాదయ్య హనుమాన్ దాస్ ఆకాష్ తోర్నే సాయికొలేకర్ సుందర్ మారుతి పండరి దినేష్ రాజేందర్ బిరాధర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కట్ట మైసమ్మ వార్షికోత్సవం

రాజేంద్రనగర్, జూన్ 18 (యదార్థవాది) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామ పరిధి టీచర్స్ కాలనీలో కోలువు దీరిన కట్ట మైసమ్మ అమ్మవారి ద్వితీయ వార్షిక మహోత్సవాన్ని ఈనెల 20వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం దేవాలయం ఆవరణలో కమిటీ సభ్యులు సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కట్టమైసమ్మ దేవాలయం పునర్నిర్మాణం చేసి మొదటి సంవత్సరం పూర్తిచేసుకుందనిఈసందర్భంగాద్వితీయవార్షికోత్సవ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు.బుద్వేల్ గ్రామ ప్రజలు చుట్టుపక్కల కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనిఅమ్మవారికృపకుపాత్రులు కాగలరని కోరారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల తీరును తప్పు పట్టిన మంత్రి

సామాజిక కార్యకర్త మోతే నరేష్

ధర్మపురి, జూన్ 18 (యదార్థ వాది) సామాజిక కార్యకర్త మోతే నరేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు చేసే పని ఏంటంటే ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పాత్ర వహిస్తారు. కానీ మన ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నటువంటి కొప్పుల ఈశ్వర్ జర్నలిస్టులే ప్రజలతో పోరాటం చేయిస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. కానీ జర్నలిస్టులు లేకపోతే ప్రభుత్వం చేసేటటువంటి కార్యక్రమాలు ప్రజలకు చేరవు, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవు కాబట్టి జర్నలిస్టులను విమర్శించడం మానేసి ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సామాజిక కార్యకర్త మోతే నరేష్.

చిన్నారిని ఆశీర్వదించిన చెవిరెడ్డి

పాకాల, జూన్ 18 (యదార్థవాది) : పాకాల జెడ్పీటీసీ నంగా పద్మజ బాబు రెడ్డిల ఇంట ఆదివారం జరిగిన కేశ ఖండన కార్యక్రమంకు చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆ ఇంటి కుల దైవంకు పూజ చేసి చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనంకు హాజరై అందరితో మాట్లాడుతూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులతో నంగా బాబు రెడ్డి, పద్మజ కుటుంబీకులు, సమీప బందువులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

సభలో పార్టీ ఆవిర్భావం జరుగుతుందని పుంగనూరుకు చెందిన బీసీ నేత బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. బోడె రామచంద్ర యాదవ్ జన్మదినం సందర్భంగా ఆదివారం విజయవాడలో నూతన పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. వచ్చే నెల 23న నిర్వహించే ప్రజా సింహగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాల రాజకీయ గ్రహణాన్ని వదిలించి, నవ శకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో విసిగిపోయిన వారందరూ కొత్త పార్టీ ఆవిర్భావానికి కలిసిరావాలని కోరారు. వైసీపీ, టీడీపీల నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగిస్తేనే అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త చరిత్రకు నాంది పలుకుదాం. వైసీపీ, టీడీపీలను భూస్థాపితం చేస్తాం. రాష్ట్రానికి రాజకీయ గ్రహణం ఎవరు అధికారంలో వున్నా ఏదో ఒక వర్గం వెనకబాటుకు గురవుతూనే ఉంటుంది. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అన్ని వర్గాలకూ అన్యాయమే జరిగింది. ఇందుకు ఏ పార్టీ, ఏ ప్రభుత్వం అతీతం కాదు. గత దశాబ్ద కాలాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలోని రైతుల పరిస్థితి దారుణంగా వుంది. వ్యవసాయాన్ని వదిలి వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంది. వ్యవసాయం పేరు చెప్పి అధికారంలో ఉన్నవాళ్లు

దోపిడీ చేస్తున్నారు. రైతులకు ఎవ్వరూ మేలు చేసిన దాఖాల్లేవు. నైపుణ్యం కలిగిన ఆంధ్ర యువత ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభ చూపిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఉపాధి లేక అల్లాడే పరిస్థితి నెలకొంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. పారిశ్రామిక ప్రగతి కొరవడటం, పరిశ్రమలు మూతబడటంతో కార్మికులు రోడ్డున పడ్డారు. రాష్ట్రాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించే ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ పూర్తిగా అణచివేస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన ఇన్నేళ్ళలో ఏ ఒక్క వర్గం అభివృద్ధికి నోచుకోలేదు. దోపిడీదారులైన రాజకీయ నేతల

ఆత్మగౌరవం అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన టిడిపి వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు. కేవలం కొన్ని కుటుంబాలు మాత్రమే లాభపడ్డాయి. రాష్ట్ర చరిత్రలో రెండు దురదృష్టకర ఘటన.. వైసీపీ ఆవిర్భావం. ప్రతి పార్టీకి ఓ సిద్ధాంతం. ఆశయం ఉంటుంది. ఫ్యాక్షన్ రాజకీయాల కోసం ఉన్న ఏకైక పార్టీ వైసీపీ. ఫ్యాక్షన్ నాయకుడైన వైసీపీ అధినేతను రాష్ట్రంలో అధికారంలోకి తేవడం దురదృష్టకరం. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారు. లక్షలాది ఎకరాల భూములు కొన్ని కుటుంబాల చేతిలో దోపిడీకి గురయ్యాయి. మైనింగ్, ఇసుక, ఇరిగేషన్ ప్రాజెక్టులు.. ఇలా ప్రతి రంగంలోనూ వేలాది కోట్లు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు మారాలంటే, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే.. కావాల్సింది రాజకీయ మార్పు. నూటికి 70 శాతం మంది రాజకీయ మార్పును కోరుకుంటున్నారు. దోపిడీ పార్టీలను భూస్థాపితం చేసి, దోపిడీ నాయకులను ఇంటికి పంపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్ర ప్రజలు ప్రజా రాజకీయాల వైపు నడవాల్సిన ఆవశ్యకత ఉంది. మెజారిటీ ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవిస్తోంది. రైతుల సంక్షేమం కోసం, యువత అభ్యున్నతి కోసం, మహిళల సంపూర్ణ రక్షణ కోసం ఈ పార్టీ ఆవిర్భవిస్తోందని రామచంద్ర యాదవ్ వివరించారు.

పత్రికా స్వేచ్ఛను హరించడం.. సమాజానికి ప్రమాదకరం

మోత్కూరు, జూన్ 18 (యదార్థవాది) : ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరింప చేసే గురుతర బాధ్యత కలిగిన మీడియాపై ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు, పత్రికా స్వేచ్ఛను గొంతునొక్కి, ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్న ఈ ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు తెలిపారు.ఆదివారం మోత్కూరులో పత్రికా ప్రతినిధుల తో మాట్లాడుతూ... ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇస్తూ పత్రికలు సద్విమర్శలు చేస్తేనే, పాలకులకు మంచి, చెడు తెలిసేది అని గతంలో భావించేవారని, కాని నేడు దేశంలో, రాష్ట్రంలో మీడియా ఉనికిని ప్రశ్నార్థకం చేసే విధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని అన్నారు. కార్పొరేట్ కబంధహస్తాల్లో చిక్కుకున్న మీడియా జర్నలిజం మూల సూత్రాలను దెబ్బతీస్తుండగా ప్రభుత్వ విధానాలు, అశేషజనవాహిని తరుపున పత్రికలు గళమెత్తకుండా, గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు.అధికారంలో ఉండి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, కీలకమైన సమాచారం గడపదాటకుండా, ప్రజల సన్నిధికి చేరకుండా, నియంత్రిస్తూన్నాయని, ప్రభుత్వానికి, ప్రజలకు, వారధిగా ఉండే మీడియా పట్ల, జర్నలిస్టుల పట్ల, వివక్షతను ప్రదర్శిస్తూ, బహిరంగంగానే అణచివేతకు, దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, తూట్లు పొడుస్తూ, అధికారంలోకి రాగానే అంత తామే అనేబావనతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ,చట్టాలను సైతం చేతుల్లోకి తీసుకొని, అపరిమిత అధికారాలను చెలాయిస్తూ,నిరంతరం నిజం కోసం అన్వేషిస్తూ, ప్రజల గొంతుక కావలసిన కలం, తన గళాన్ని వినిపించే అవకాశం లేకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ఆంక్షలు, కంచెలు వేస్తూ ప్రజా స్వామ్యన్ని, పత్రికా స్వేచ్ఛను కాలారాస్తున్నరని,ఈ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు పిట్టల చంద్రయ్య,వెండి యాదగిరి, ఉన్నారు.

మోడీ పాలనలో.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

పటాన్ చెరులో మహాజన్ సంపర్క్ అభియాన్

కేంద్ర పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల

పటాన్ చెరు జూన్ 18 (యదార్థవాది) ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కేంద్ర పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో బీజేపీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాజన్ సంపర్క్ అభియాన్ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆకాంక్ష జిల్లాల పథకం ద్వారా దేశంలోని వెనకబడ్డ జిల్లాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రధాన మంత్రి మంత్రులకు, నార్త్ ఈస్ట్ రాష్ట్రాలకు పర్యటనలు చేయాలని ఆదేశించడంతో మంత్రులు నిర్విరామంగా పర్యటించారని,నార్త్ ఈస్ట్ రాష్ట్రాలు అభివృద్ధి చెందాయని చెప్పారు.మోడీ దేశ ప్రజలకు స్వచ్ భారత్ పిలుపు ఇవ్వడంతో దేశ ప్రజలు అమలు చేశారన్నారు.గ్రామ పంచాయతీలకు నేరుగా 2.5 లక్షల కోట్ల రూపాయలను పంచాయతీలకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.2014 సంవత్సరం వరకు కేవలం 6వేల గ్రామ పంచాయతీలకు భవనాలు ఉండగా,తర్వాత 30 వేల గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మించారన్నారు.జన్ ధన్ అకౌంట్ వల్ల కొత్తగా 49కోట్లు అకౌంట్లు తెరవడం జరిగిందన్నారు. ఇందులో 37 కోట్ల అకౌంట్లను మహిళలు తెరిచి, వీటిలో రెండు లక్షల కోట్ల రూపాయలను జమ చేశారని ఇది సంచలనం సృష్టించిందని అన్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో యోగ దివస్ రోజు ప్రపంచానికి దేశ ఔన్నత్యాన్ని చాటడానికి అమెరికాలో యోగ చేయనున్నారని అన్నారు. గుజరాత్ లో వచ్చిన బిపర్ జాయ్ తూఫాన్ తో సముద్ర సమీప ప్రజలకు ఎలాంటి ప్రాణ హని జరగకుండా రెస్క్యూ టీమ్ లను ఏర్పాటు చేసిన ఘనత మోడీ సర్కార్ దేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులునరేందర్ రెడ్డి,బిజెపి నాయకుడు మాజీ మంత్రి బాబు మోహన్, జిల్లా ఇన్చార్జి బిజెపి రాష్ట్ర నాయకుడు పటాన్ చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్,బిజెపి ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం.. అధ్యక్షునిగా శ్రీనివాస్ గుప్తా

బాలాపూర్, జూన్ 18, (యదార్థవాది) : బాలాపూర్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నాళ్ళ శ్రీనివాస్ గుప్తా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బడంగ్ పేట్ లోని జీ ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా, ఎన్నికల పర్యవేక్షలుగా అర్థం లక్ష్మయ్య గుప్తా, బిళ్ళకంటి కిరణ్ కుమార్ గుప్తా ల సమక్షంలో జరిగిన ఎన్నికలలో సభ్యులందరు ఏకగ్రీవంగా ప్రతిపాదించగా మాజీ అధ్యక్షుడుతెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా బలపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై గౌరవాన్ని ఉంచి గతంలో తాను సంఘానికి అందించిన సేవలను గుర్తించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలుతెలిపారు.ఆర్యవైశ్యపేదలకుతమవంతుసహాయం కొనసాగి తుందని, ఆర్యవైశ్య మహాసభ నుండి వచ్చే ఫలాలను అందించడానికి అందరిసహాయంతోసంఘంనుండికృషిచేస్తామని తెలిపారు. రాజకీయంగా ఆర్యవైశ్యులు ఎదగాలని ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇటీవలి కాలంలో ఇతర ప్రదేశాల నుండి వచ్చి మండలంలోని వివిధ కాలనీలలో స్థిరపడ్డారని, వారందరినీగుర్తించి సంఘంలో కి ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్, మీర్పేట్ కార్పొరేషన్ ల అధ్యక్షులు తునుపునూరి శ్రీనివాస్ గుప్తా, విట్టా శ్రీనివాస్ గుప్తా, జల్పల్లి మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల చంద్రప్రకాశ్ గుప్తా, నాదర్ గుల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓంకార్ గుప్తా, మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి పీఎస్ఆర్ మూర్తి, కోశాధికారి ఇరువెంటి సురేష్ గుప్తా, మీర్పేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు అమ్మనబోలు ఆంజనేయులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

తిలక్ నగర్ బాయమ్మ గల్లీలోని హెచ్ఎస్ఆర్ కేబిఆర్ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ ముందు ప్రధాన రహదారి పక్కన కరెంటు స్తంభం పూర్తిగా వంగిపోయి ప్రమాద భూరితంగా మారింది. నెల రోజుల క్రితం గాలి వానకు ఈ కరెంటు స్తంభం వంగిపోయి పక్కనే ఉన్న చెట్టును ఆనుకుని నిలబడింది. ఎప్పుడు నేలకొరుగుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితుల్లో నడిరోడ్డుపై కరెంటు స్తంభం దర్శనమిస్తున్న అటు ప్రజా ప్రతినిధులు గాని, ఇటు విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు గానిపట్టించుకోవడంలేదనిస్థానికప్రజలు ఆరోపిస్తున్నారు.

-నల్లకుంట, జూన్ 18 (యదార్థవాది)

మల్కపేట జలాశయం.. ట్రయల్ రన్ సక్సెస్

వేములవాడ, జూన్ 18 (యదార్థవాది) : కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ - 9 లో భాగంగా నిర్మించిన మల్కపేట జలాశయంను 15 - 20 రోజుల్లో సిఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగా నే ఇటీవలే మే 23 న మొదటి పంపు ట్రయల్ రన్ ను విజయవంతం కాగా ఆదివారం వేకువ జామున రెండో పంపు విజయవంతం చేశారు. దీంతో మల్కపేట జలాశయం రెండు పంపుల విజయవంతం అయి ప్రారంభానికి సిద్ధమైంది. రెండో పంపు ట్రయల్ రన్ కూడా సక్సెస్ అవ్వడం పట్ల మంత్రి కే తారక రామారావు, జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

యోగాపై అవగాహన ర్యాలీ

తిరుపతి, జూన్ 18 (యదార్థవాది) : ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ అవగాహన పై భారీగా ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ ర్యాలీ కార్యక్రమం ఇంటర్నేషనల్ యోగ డే పురస్కరించుకొని తిరుపతిలోని పతంజలి యోగ సమితి భారత స్వాభిమాన్ ట్రస్ట్, ప్రకాశం పార్క్ వాకర్ అసోసియేషన్ సంకల్ప, ఈషా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భారీగా యోగ అవగాహన ర్యాలీ నిర్వహించి ర్యాలీ ప్రకాశం పార్క్ నుంచి మున్సిపల్ ఆఫీస్ మీదుగా సుందరయ్య నగర్ మీదుగా ర్యాలీ జరిగినది. ఈ ర్యాలీలో పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు కైలాస్ సింగ్ రాజ్ పురోహిత్ భారత స్వాభిమానం ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ఓటేరు కృష్ణ వాకర్స్అసోసియేషన్ కార్యదర్శి జగన్నాధం సంకల్ప హాస్పిటల్ కార్యదర్శి సోమేశ్వర్ ప్రభాకర్ గురూజీ తంగరాజు గురూజీ హరి గురూజీ రాధిక ఉమా రాధా, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్.. ఇంటింటికి విజ్జన్న

పెద్దపల్లి, జూన్ 18 (యదార్థవాది) : కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లే పల్లెకు విజ్జన్న అనే నినాదంతో సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో పాదయాత్ర చేస్తూ ఈ బిఆర్ఎస్&బిజెపి ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరిని ప్రజలకు వివరిస్తూ, రానున్న నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుంది.ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే మట్టి మరియు ఇసుక అమ్ముకోవడం తప్ప రైతుల వడ్లు కొనుగోలు చేయాలనే ధ్యాస లేకుండా పోయింది 2 నెలలు గడిచిన రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు కూడా డబ్బులు జామకాలేదు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కూడా ఇప్పించలనే ఆలోచన కూడా లేకుండా పోయింది.అలాగే రైతుల వడ్ల కొనుగోలు విషయంలో రైతులను నట్టేట ముంచుతూ అవినీతికి కేరఫ్ అడ్రస్ గా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విచారణ చెప్పట్లల్లిందిగా కోరగా ఇంటి ఆవరణ లోని,పరిసర ప్రాంతాలలోని సీసీ టీవీ పుటేజీను పోలీసులు పరిశీలిస్తున్నారు. లేఖను గొవ్వగా ఉండడం వల్ల ఎల్లులపల్లి కి చెందిన కొందరు వ్యక్తులు లక్ష రూపాయలు డిమాండ్ చేశారని,గతంలో కాంట్రాక్షన్ లో అధికారులపై ఏకలెవ్వ కు ఫిర్యాదు చేసిన మహిళ హస్తం ఉందని, కాంట్రాక్షన్ లో బిల్లుల చెల్లింపుకు మేయర్ అమ్ము పదవం వల్ల నదరు వ్యక్తులు లేఖను పంపినట్లు పలు పుకారు చెక్కర్లు కొడుతున్నాయి.గోదావరిఖనిలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను పరుషగా లేఖలు రావడం తీవ్ర దుమారాన్ని రేపుతుంది.

కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించాలి

బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్

గోదావరిఖని: రామగుండం సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ బిఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడారు.సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో చెల్లించాలని,2014 సంవత్సరం నుండి కోల్ ఇండియాలో చెల్లిస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు కోల్ ఇండియా సర్కులర్ ప్రకారము సింగరేణిలో చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. 2022 సంవత్సరంలో డిఫ్యూటీ సెంటర్ లేబర్ కమిషనర్(%౩%) ఒప్పందం ప్రకారము బోనస్ సెంచుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా యాజమాన్యం ఇప్పటివరకు అమలు పరచకపోవడం కంపెని నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరి గురిచేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22ను అమలు చేస్తామని ఒప్పందం చేయాలని, సింగరేణి హాస్పిటల్ లో కాంట్రాక్ట్ కార్మికులకు,కార్మిక కుటుంబ సభ్యులకు సింగరేణి ఉద్యోగుల వలే వైద్యం అందించే విధంగా సంబంధిత అధికారుల ద్వారా హాస్పిటల్ ఫ్యామిలీ బుక్ రిలీజ్ చేయాలని, లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి, కేంద్ర కమిటీ నభ్యులు మాదాసు రవీందర్, గాజుల వెంకటస్వామి, ఆకుల హరిష్, సాయవేణి సతీష్, వశ్శెపల్లి కుమారస్వామి, అరుకుల ప్రసాద్, సెంపల వెంకటస్వామి, తొట్ట లక్ష్మయ్య, పల్లె త్రినివాస్, పాతరాజు భాస్కర్,తుమ్మ గట్టయ్య,కేంద్ర ఉపాధ్యక్షులు బండారి శ్యాంసుందర్, కార్యదర్శి గుండబోయిన భూమయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నూరి రమేష్, గొడుగు సమ్మయ్య, సుంకరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భూపోరాట కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ లేబర్ పార్టీ బృందం

గోదావరిఖని: గోదావరిఖని గంగా నగర్ ఏరియాలోని రెడ్డి కాలనీలో గుడిసెలు వేసుకొని భూ పోరాటం చేస్తున్న కేంద్రాన్ని తెలంగాణ లేబర్ పార్టీ బృందం ఆదివారం సందర్శించి,సంఘీభావం తెలిపారు.అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్ల రమేష్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలు ఇండ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటానికి తెలంగాణ లేబర్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, ఇళ్ల స్థలాలు కోసం న్యాయపరమైన సమస్యలు వస్తే వాటిని తీర్చడానికి పార్టీ పక్షాన సహకారం అందిస్తామని, న్యాయస్థానాలు ఆశ్రయించి ఇండ్ల స్థలాలు పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,సొంత స్థలాలు ఉన్న వాళ్లకు 3 లక్షలు రూపాయలు సాయం అందిస్తున్న క్రమంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ కూడా 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి విధంగా స్థానిక శాసనసభ్యులు కొరుకంటి చందర్ చొరవ తీసుకొని పట్టాలి అందించేలా కృషి చేయాలని కోరారు.ప్రభుత్వం స్పందించకుండే అఖిలపక్ష ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొరుకంటి చందర్ ఇండ్ల స్థలాల సాధన కోసం దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో రమేష్ గారితో పాటు యువత అధ్యక్షులు జ.అఖిల్ పర్మ,జక్కుల కుత,పొన్నుల రజక,చిట్యాల మోహన్ రెడ్డి,చెరుకు పైడి,గుండ్ల పోచం,ఉప్పులేటి హనుమంతు తదితరులు ఉన్నారు.

జాడలేని జల్లులు ఖరీఫ్ సాగుకు ఇబ్బందులు

పెద్దేరు జూన్18 (యదార్థవాది) మెట్ట రైతన్న వర్షం కోసం ఎదురు చూస్తున్నాడు. గత నెలలో అకాల వర్షాలు కురవడంతో తొలకరి సాగుపై రైతన్నలో ఆశ నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో రైతులు సాగుకు వీలుగా దుక్కులు దున్నడం సైతం చేపట్టారు.అయితే దాదాపు 25 రోజులుగా చినుకు జాడలేదు. మృగశిరకార్తె లోనూ ఎండలు మండిపోతున్నాయి.ఈ వాతావరణ పరిస్థితులతో రైతులు అందోళన చెందుతున్నారు. మరోవైపు రుతుపవన రాక అలస్యమవుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. సాధారణంగా మెట్ట ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌లో సజ్జ, మినుము, వేరుశనగ, పొద్దు తిరుగుడు తదితర పంటల సాగు చేస్తారు. రైతులంతా దున్నకాలు చేపట్టి, ఎరువులు చల్లి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. వర్షం కురిస్తే విత్తనాలు చల్లేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. మరోవైపు ఉద్యానవన పంటలు సాగు చేసిన రైతులు సైతం వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.గోదావరి కూడా వర్షపాతం తక్కువగా నమోదైందన్న రైతులు బాధపడుతున్నారు.

పెద్దేరు జూన్18 (యదార్థవాది) ఎండలు దంచి కొడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జూన్ మొదటి వారం నుంచి రుతు పవనాలతో వర్షాలు కురుస్తుంటాయి.ఎండలు తగ్గుముఖం పట్టి తొలకరి జల్లులతో వాతావరణం చల్లబడుతుంది.కానీ జూన్ మూడోవారం గడుస్తున్నప్పటికీ ఎండలు దంచ పుట్టిస్తున్నాయి.మరో వైపున వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు.గత నెలలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగానే నమోదయ్యాయి. ఇంకో వైపున అకాలవర్షాలు, వడగళ్లతో పంటలు నేల పాలై రైతులకు కన్నీళ్ల మిగిలాయి.జూన్ మొదటి వారం పూర్తయ్యేనాటికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ ఇప్పటికీ లేకపోవడం అందోళన కలిగిస్తున్నది. బిపర్ జాయ్ తుఫాన్ ప్రభావంతో రుతుపవనాల రాకకు అటంకాలు కలుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.మరో వారం రోజుల పాటు ఇదే పరిస్థితి ఉండొచ్చని అంటున్నారు. ఈ నెల 12న ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ ఎండలకు,అతి ఉష్ణోగతలకు చాలా మంది తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపించటంలేదు.దీంతో పాఠశాలల్లో 20 నుంచి 30 శాతం మాత్రమే హాజరు నమోదవుతోంది.ఎండలతో పాటు వడగాలులు తక్కువేతతో జనం ఇబ్బందులు పడుతున్నారు.ఎండలు తగ్గనందున ఒంటి పూట తరగతులను నిర్వహించాలంటూ జల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్, పీఆర్టీయూ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు

జలగోస తీర్చిన భగీరథుడు కెసిఆర్

మంచి నీళ్ళ పండుగలో ఎమ్మెల్యే రమేష్ బాబు, జడ్పీ చైర్ పర్సన్ అరుణ

ములవాడ జూన్ 18 (యదార్థవాది) తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన మంచి నీళ్ళ పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రమేశ్ బాబు, నుంచే రవిశంకర్, బిక్స్ బ్రిల్ కార్పొరేషన్ ఫైర్మన్ గూడూరి ప్రవీణ్, కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, రైతు బంధు అధ్యక్షులు గద్దల సర్వయ్య,మున్సిపల్ వైస్ చర్మన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీ లు, ఎంపీపీ లతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తాగేందుకు గుక్కెడు నీళ్ళు దొరకని దుస్థితి ఉండేది అన్నారు. అడవిద్దలు కిలోమీటర్ల కొద్దీ నడిచి తెచ్చిన బిందెడు నీటితో ఇంటిల్లిపాదీ గొంతు తడుపుకోలేపాల్సిన దుస్థితి ఉండేది. నమైక్య రాష్ట్రంలో నేను కూడా మందిరీళ్ళ కష్టాలను అనుభవించాను అన్నారు. కలుషిత నీటితో రోగాలపాలైన దయనీయ స్థితి ఉండేది అన్నారు. బోరు నీళ్లతో ఫ్లోరోసిస్ బారిన పడి జీవచ్ఛవాల్లా మంచాలకే పరిమితమైన దుర్భర పరిస్థితి ఉండేదన్నారు. అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మది నుంచి ఉద్భవించిన 'మిషన్ భగీరథ పథకం' జల గోసను శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తూ ఎండ్ల నాటి కష్టాలను కడతేర్చిందన్నారు. అడవిద్దలకు కిలోమీటర్ల కొద్దీ నడిచే బాధ తప్పడమే కాకు, ఇంటిల్లిపాది ఆరోగ్యం బాగు పడిందన్నారు. బోరుబావులు దూరమై, గోదావరి నీళ్ళు ఇంటి ముంగిటికే వచ్చి చేరుతున్నాయన్నారు. సీఎం కెసిఆర్ సంకల్పంతో నీటి గోసను తీర్చడం జరిగిందన్నారు. ఇది కదా మన తెలంగాణ అని గర్వంగా అడవిద్దలు చెప్పుకునే స్థాయికి తీసుకొచ్చిందన్నారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో మన జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా తుందన్నారు.ఈ కార్య క్రమంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రవీందర్, ఈఈ లు విజయ్ కుమార్, జగాకి, ప్రజా ప్రతినిదులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు, నాయకులు మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీమలపాడు బాధితుల బాధ్యత ప్రభుత్వానిదే

లంబాడీల ఐక్యవేదిక 'లైవ్' వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్

కారేపల్లి జూన్ 18 (యదార్థవాది) గత రెండు నెలల క్రితం కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో గ్యాస్ పేలిన ఘటనలో ఒక కాలు కోల్పోయి మరొక కాలుకు ప్లాస్టిక్ సర్జరీ జరిగి ఇమ్మపు ప్రధాన అనుపత్రిలో చికిత్స పొందుతున్న అంగోర్ రమకుమార్ ను లంబాడీల ఐక్యవేదిక 'లైవ్' రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదివారం అసుపత్రిలో పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా లైవ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధ్యయ సమ్మేళనానికి వార్త కవరేజ్ కోసం వెళ్లిన కారేపల్లి మండల రిపోర్టర్ అంగోత్ రవికుమార్ అక్కడ జరిగిన గ్యాస్ పేలుడు సంఘటనలో ఒక కాలును కోల్పోయి మరొక కాళ్లకు బలమైన గాయం కావడంతో ప్లాస్టిక్ సర్జరీ చేయడం జరిగింది. గత రెండు నెల నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవికుమార్ ను ప్రభుత్వం భూర్తి బాధ్యతతో వారిని ఆదుకోవాలని, కుటుంబానికి పెద్ద దిక్కైన రవికుమార్ కాలు పోగొట్టు కోవడంతో కుటుంబ సభ్యులు పరా ఇష్టాల్లో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రవికుమార్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మేమంతా మీకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన అసుపత్రి సూపర్రింటెండెంట్‌తోనూ చర వాణిలో మాట్లాడి రవికుమార్ అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవికుమార్ ను మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసుపత్రి వైద్యులను బంజారా ముద్దుబిడ్డ రాజ్ కుమార్ జాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక (లైవ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తో పాటు ఇమ్మపు జిల్లా లైవ్ కోఆర్డినేటర్ మంగీలాల్ నాయక్, జిల్లా ఇన్ఫార్ బాలు నాయక్, ఎల్ హెచ్ పి ఎన్ రాష్ట్ర నాయకులు భూక్య విక్రమ నాయక్, వెంకటేశ్వర్లు, రామ్ నాయక్, సీనాలాల్ సేన జిల్లా నాయకులు నెహ్రూ నాయక్, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కష్టాలు తీర్చి చరిత్ర సృష్టించాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



షాద్ నగర్ జూన్ 18 (యదార్థవాది) తెలంగాణ ప్రభుత్వ హయాంలో షాద్ నగర్ నియోజకవర్గంలో పేదే ప్రజలకు, అన్ని వర్గాలకు మంచినీరు అందించేందుకు కోట్లాది రూపాయల ఖర్చు చేసి నీళ్లు అందించామని, పాలనలో చరిత్ర సృష్టించామని షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామ పరిధిలో ఉన్న మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం వద్ద తెలంగాణ మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 433.70 కోట్ల నిధులతో మిషన్ భగీరథ పథకానికి వ్యయం చేశామని అన్నారు. షాద్ నగర్ నియోజక వర్గంలో 79, 527 ఇండ్లకు నల్ల కనెక్షన్లు, 321 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణంతో కమ్మదనం మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. మిషన్ భగీరథ పథకం గురించి ఎమ్మెల్యే అంజయ్య సవివరంగా వివరిస్తూ.. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 68,027 ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని 298 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మించడం జరిగిందని దీనికి వ్యయం 110.64 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీలో 11,500 నల్లా కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని ఏడు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించడం జరిగిందని అన్నారు. కమ్మదనం నీటి శుద్ధి కేంద్రం 260 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. 16 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించడం జరిగిందని తెలిపారు. మండిపోటి కోసం నియోజకవర్గ మొత్తంలో 433.70 కోట్ల రూపాయల నిధులు చరిత్రలో నిలిచిపోయే విధంగా పనులు చేపట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

తుర్కపల్లెలో మంచినీళ్ల పండుగ

హాజరైన జడ్పీటిసి సర్పయ్య

ముస్తాబాద్ జూన్ 18 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో సర్పంచ్ పల్ల దుర్గాప్రసాద్ అధ్యర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా తెలంగాణ మంచినీళ్ల పండగ(మిషన్ భగీరథ) కార్యక్ర మాన్ని నిర్వహించరం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లను ఇంటింటికీ అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరూ విని యోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని,తెలంగాణ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి గంరం నర్సయ్యఉప సర్పంచ్ కృష్ణవేణిసార్ట్ నభ్యులు, పంచాయతీ కార్యదర్శి సిద్దుల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలకృష్ణ,మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవదాస్,నాయకులు అంకని రంజిత్,పంపు ఆపరేటర్ మహేష్,వివో జమున, అంగన్వాడి టీచర్ బాలలక్ష్మి , ఆశా వర్కర్ భారతి, నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం జూన్ 18 (యదార్థవాది) విశాఖపట్నం నగరం లోని ఒడిస్సా కు సంబంధించిన ప్రధాన సామాజిక-సాంస్కృతిక సంస్థ ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ పూరీలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రథయాత్ర తిరుగు యాత్ర (బహుడా) రోజుల్లో రథ యాత్రను అరుపుకుంటున్నారు. జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్ర దేవతలను మోసే రథాన్ని దువళ్లా హిల్స్ వద్ద ఉన్న శ్రీ జగన్నాథ స్వామి అలయం నుండి భక్తులు సంకీర్తన, సాంస్కృతిక రథయాత్ర జరుగును. ఈ రథయాత్ర చిల్డ్రన్స్ ఏరినా,హెడ్ పి సి ఎల్ మిలీనియం బంక్, ఆంధ్రా యూనివర్సిటీ టెట్ గేట్,వుడా పార్క్ ల మీదుగా పార్క్ ఆంతి ఆశ్రమం మీదుగా లాసన్స్ బే కాలనీ లోని శ్రీ గుండీచా అలయం వరకు రథాన్ని ఊరేగింపుగా రథాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగుతారు పూర్తిమ తర్వాత దేవతలు స్వస్థత పొందుతారు. 14 రోజుల విరామం తర్వాత 19న తులని పుణ్యతో అలం కరించబడిన నవ జౌవన్ బేషల్ తులని బేష్ అని విలువబడే దర్శనం ఇస్తారు. జూన్ 20న రథయాత్ర రోజున దేవతలను గర్భగుడి నుండి రథంపైకి తీసుకువెళతారు సెపంరి 8 విజె అని విలువబడే ఒక ఆచారంలో దేవతలు కూర్చున్న రథం చెరా హమనా అని విలువబడిన తరువాత భక్తులు రథాన్ని లాగి తారు కుల మతాలకు అతీతంగా సామూహ్య లకు దర్శనం ఇవ్వానే కోరిక మేరకు ఈ రథయాత్ర ప్రతిబింబిస్తుంది భక్తుల బెర్తురూర్ (ఒడిశా) జోడి శంఖ, రణవి నుండి సాంస్కృతిక బృందం.ఒడిశాలోని వివిధ సంకీర్తనల బృందాలు ఊరేగింపులో పాటుగా ఉంటాయి దేవతలు తొమ్మిది రోజుల పాటు శ్రీ గుండిచా అలయంలో మకాం మేసే ఇదే మూర్తులో ఇమాద యాత్ర అనే ప్రధాన అలయానికి తిరిగి వస్తారు. మీగర సమయంలో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాదం ఉంటుంది. దేవతలకు ఖాజా, లడ్డూ మల్పువా మొదలైన తాజి రసాలను పొచి ప్రసాదంగా అందిస్తారు భక్త లకు సరసమైన ధరకు ప్రసాదాలు అందుబాటులో ఉండవచ్చును. ఈనెల 28న జరిగే ఇమాద యాత్రలో బృందావన్ సాంస్కృతిక అసుస్థితి చెందిన సాంస్కృతిక బృందం దారిలో దుల్లుపిని ప్రదర్శన స్తుంది దుల్లుపి అనేది పెరువస్ మేళవింప. బహిద యాత్రలో సాయంత్రం ప్రధాన అలయంలో భజన అన్నప్రసాద వితరణ ఉంటుందని సమాజ్ అధ్యక్షుడు జె కె నాయక్, ప్రధాన కార్యదర్శి మిలల్ కుమార్ మహంత తెలిపారు.

ఆర్య వైశ్యుల అన్నదానం

మేడిపల్లి జూన్ 18 (యదార్థవాది) మేడిపల్లి అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండగం. అందులో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం లో మేడుర్ జ్యూ మెంబర్ రెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త, యాదాద్రి భువనగిరి జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఉప్పల్ మండలం అర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంది కంటి రాజ వర్ధన్ గుప్త, పి. ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్ లో అన్నదానం

హాజరైన మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్

రామంతపూర్ జూన్ 18 (యదార్థవాది) రామంతపూర్ నల్ల పోచమ్మ టెంపుల్ దగ్గర ఇంటర్ నేషనల్ వైశ్యన్ ఫెడరేషన్ ప్రతి అమావాస్య అన్నదాన కార్యక్రమం, అన్నదాత ఆక్కరపల్లి మార్ తాపారం వారి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, మాజీ కార్పొరేటర్ గంధం లౌక్ష్మి నాగేశ్వర రావు వారితో పాటు బి జె పి నాయకులు మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

పెద్దేరు జూన్18 (యదార్థవాది) విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన అదివారం మండల పరిధిలోని పాత నూగురు గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దేరు మండలం పాత నూగురు గ్రామానికి చెందిన బాను ప్రకాష్ (24) నూతనంగా నిర్మిస్తున్న ఇంటి కాంపౌండ్ కు ఉదయం కొమ్మిడి గంటల సమయంలో నీళ్ళు పట్టడానికి మోటార్ కు విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా వాటర్ తగిలి విద్యుత్ షాక్ తో తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడి తల్లి చూసి భర్త బాలరాజు సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మర ణించినట్లు ధృవీకరించారు. మృతుడి తండ్రి బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తెలంగాణ భగీరథుడు కేసీఆర్

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హయత్ నగర్, జూన్ 18 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎల్బీనగర్ నియోజకవర్గ పేదలు అన్ని వర్గాల ప్రజలకు తగ్గినన్ని మంచినీరు అందిస్తున్నామన్నారు. కేసీఆర్ పాలనలో కోట్ల రూపాయల ఖర్చుతో భువనతల కార్యక్రమం చరిత్రలో నిలిచినున్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని ఎస్ డీ ఫ్లాంట్ వద్ద మన్నపురం మండపంలో మిషన్ భగీరథ వాటర్ వర్క్స్ అధికారులు తెలంగాణ దళిత్ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమ అరంభంలో వాటర్ వర్క్స్ అధికారులు ఎల్ బి నగర్ క్రాస్ రోడ్డు నుండి గణేష్ టెంపుల్ వరకు కొనసాగిన భారీ బహిరంగ ప్రదర్శనలో దేవిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని వీక్షించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగర ప్రజల తాగునీటి భరోసా కోసం సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం 100 శాతం మురుగు నీటి శుద్ధి కోసం1259ఎమ్ఎల్డీ సామర్థ్యంతో 31 ఎస్ టీ పీ ల నిర్మాణం చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక రోల్ మోడల్‌గా మార్చే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లు సృష్టమైన విజన్‌తో పని చేస్తున్నారని అన్నారు. నగర శివార్లలో ఉన్న ప్రతి ఇంటికీ మంచినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. గతంలో వాటర్ వర్క్స్ జేఏంను సంప్రదించి ఎల్బీనగర్ నియోజకవర్గంలో శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. దాదాపు 68 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్ మంజూరు చేయడం జరిగిందని పనులు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించడంకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తోందని 90శాతం గ్రామీణ పట్టణ ప్రాంతాలకు తాగునీరు అందించిన ప్రభుత్వం మిగతా గ్రామాలకు త్వరగానీరు అందించేందుకు చేపట్టిన పనులు చివరదశలో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం 24 225 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సురక్షిత మంచినీరు అందిస్తూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం రాష్ట్రానికి త్రీరామరక్ష అని ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్న దేవిరెడ్డి. ప్రజల అండదండలు ఉన్నంతకాలం సీఎంను ఎవరూ ఏం చేయలేరన్నారు. ప్రభుత్వ హయాంలో మంచినీటి కలుకలను రూపుమాపి నేడు ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ప్రభుత్వం అధికారుల పనితీరును కొనియాడారు. గతంలో నీటి కోసం యుద్ధాలు చేసిన సందర్భాలు కోకొల్లలుగా మన అనుభవంలో చూశామని తెలిపారు. బిందెలతో రోడ్లపై ట్యాంకు లారీల వద్ద మహిళలు నీటి కష్టాలు చూసిన సీఎం కేసీఆర్ ఆదేశిద్దల ఆత్మగౌరవం కోసం ప్రతి ఇంటికి తాగునీళ్లు అందిస్తున్నది వాస్తవం కాదా అని ప్రతిపక్ష పార్టీలను ప్రశ్నించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. సాధించుకున్న తెలంగాణలో మిషన్ భగీరథ కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్యను పరిష్కరించడం నిజం కాదా అన్నారు. నగరంలో ఎలా అయితే నీళ్లు ఇస్తున్నామో గ్రామీణ ప్రాంతాల్లోనూ మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో మొత్తంలో ఎళ్లవాలేని విధంగా ప్రతి ఇంటికి మంచినీళ్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు నిండైన ఆశీర్వాదం ఉండాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి సలాలు ద్వారా స్పష్టమైన తాగునీరు అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. ట్రీట్ మెంట్ ప్లాంట్ల ద్వారా రక్షిత మంచినీరు అందిస్తూ మహిళల నీటి కష్టాలు తీర్చిన ఘనత భగీరథుడిని ప్రజల ఆకలను ఒక్కరొక్కరిగా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకయాలను మనమందరం గౌరవంగా స్వీకరిద్దామని అన్నారు. ఎల్ బి నగర్ నియోజక వర్గం అభివృద్ధి విషయంలో ముందంజలో ఉందని వచ్చే ఎన్నికల్లో ఎల్ బి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ జెండాను మీ అందరి ఛల్తితంగా ఎగురు వేద్దామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ పంకజ ఎల్ బి నగర్ సర్కిల్ వాటర్ వర్క్స్ మేనేజర్ బలరాం రాజు విసోద్ ఎల్ బి నగర్ సర్కిల్ టీమ్మల్ కమిషనర్ల చురుకు దివాకర్ సునేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ వైస్ఛన్ ఈశ్వరమ్మ యాదవ్ వివిఎన్ బారాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా సీనియర్ నాయకులు లగ్గిని శ్రీధర్ గౌడ్ వేములయ్య గౌడ్ మరు గౌడ్ గద్దం మల్లేష్ లత ఆనంద్ రాజ్ దావల త్రీనివాస్ రఘుమారెడ్డి కృష్ణమాచారి లింగాల రామల్ గౌడ్ మిట్ట రామ్మోహన్ మరియు పలువురు వాటర్ వర్క్స్ అధికారులు సిబ్బంది పాలకుల విద్యార్థులు పలు కాలనీల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు బారాస పార్టీ నాయకులు మహిళలు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూపాయికే నీటి కనెక్షన్ ఇచ్చిన కెసిఆర్

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మల్లాపూర్, జూన్ 18 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల పండుగ మల్లాపూర్ వివిఎన్ గార్డెన్ హాల్ వద్ద లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ నగరానికి జలహారం, మంచినీళ్ల చుడుగ, పేదల కోసం ఒక రూపాయికి కనెక్షన్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దని, 20వేల లీటర్ల వరకు ఉచిత నీటి సరఫరా, దిద్దారుతంతో ర్యాలీగా బయలుదేరే సేవ్ వాటర్ సేవ్ లైఫ్, జలం జీవం అంటూ నినాదాలు చేశారు. జలమండలి అధికారులు ఏర్పాటు చేసిన అభివృద్ధి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కాంక్షా దివ్యాంగ్ జీఎమ్ కమిషనర్ శంకర్, జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డీజీఎంలు సతీష్ కుమార్, రవనిశాంకర్ రెడ్డి, మేనేజర్లు సత్యనారాయణ, వెఱుగోపాల్, రవిందర్, ఆసిఫ్ అలీ, రోహిత్, ప్రవంతి,ప్రాజెక్ట్ ఆఫీసర్ త్రీనివాస్, కార్పొరేటర్లు స్వర్ణ రాజు, భాంతు శ్రీదేవి, జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన శేఖర్, మాజీ కార్పొరేటర్ గుండరపు త్రీనివాస్ రెడ్డి,బిజెపి నాయకులు జనంపల్లి వెంకట్వర్ధన్ రెడ్డి, గద్దర రవికుమార్, గరిక సుధాకర్, సాయి జన శేఖర్, బన్నాల ప్రవీణ్ మందిరాజ్, లేకకుల రఘుపతి రెడ్డి, సిసిఎస్ ప్రతినిధి పద్మా రెడ్డి, కాసు మహిపాల్ రెడ్డి, దప్పు గిరిబాబు, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, చేమల సంతోష్ రెడ్డి, కుమారస్వామి, తాండ వాస గౌడ్, కొత్తొండ జగన్, కాటి పల్ల రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం

మధిర, జూన్ 18 (యదార్థవాది) తెలుగుదేశం పార్టీలో పదవులు పొందిన నాయకులు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం కోరారు. ఐటిపిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన వేమూరి సునీల్ ని,టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సంబారి జనార్దనరావుని రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియామకమైన మేడేపల్లి రాణిని,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియామకమైన దోపులంద సామేలుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందన్నారు. కష్టపడి పని చేసే వారికి తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు న్యాయవాదులు నెల్లూరు రవి కట్టా పూర్ణచంద్రరావు మేడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

మధిర, జూన్ 18 (యదార్థవాది) మండలంలోని ఇల్లూరు గ్రామంలో శనివారం రాత్రి బీఆర్ఎస్ నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సొసైటీ డైరెక్టర్ వత్తెపురపు సంగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నారై సైదులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు షేక్ ఫాసిం, షేక్ హాన్స్‌ఫ్, ముస్తాన్, నాగు పఠాన్, జాన్ పఠాన్ సైదా తదితర కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీ లీడర్లు పుచ్చుకున్నారు. వారికి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. భవిష్యత్‌లో మధిర నియోజకవర్గంలో విభిన్న పార్టీల నుంచి భారీచేరికలుంటాయనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, లిలువేరు బుచ్చిరామయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కోనా రవికుమార్, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, మదార్ సాహెబ్, అయిలూరి సత్యనారాయణరెడ్డి, ఎస్ కే బాజీ, ఆదినమాల త్రీనివాస్, బొల్లెద్దు రాజేందర్, కోట దేవిడ్ తదితరులు ఉన్నారు.

సమాజ మార్గ దర్శకుడు నాన్న

ఫాదర్స్ డే వేడుకల్లో మద్దెల

ఖమ్మం, జూన్ 18 (యదార్థవాది): సమాజ మార్గదర్శకుడు నాన్న అని వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ సిఐ డాక్టర్ మద్దెల ప్రసాద రావు అన్నారు. ఆదివారం ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ,గతంలో తండ్రి అంటే పిల్లలను దండించేవారు అనే అభిప్రాయం ఉండేదన్నారు. దీంతో పిల్లలు కూడా తల్లి కొంగు దాటుని ఉండేవారని, ఏదైనా అడగాలన్న భయపడే వారన్నారు. ప్రస్తుత తరంలో తండ్రి అంటే భరోసా అని, తండ్రి తోడుంటే కుటాసాగా ఉంటామని, తండ్రి దారి చూపితాదనే ఆలోచన నేటి తరంలో వచ్చిందన్నారు. అంతేకాకుండా తండ్రికి పిల్లలు దగ్గరవుతున్నారని, ముఖ్యంగా ఆడపిల్లలకి, తండ్రితో అనుబంధం అధికంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తండ్రి పెట్టు వంటి వాడని చెప్పు ఎందరో ఉండి ఇతరులకు నీడ ఇస్తుందని, తండ్రి కూడా తన పిల్లల ఎదుగుదల కోసం సర్వం కోల్పోయి పిల్లల అభ్యున్నతి కోసం బాటలు వేస్తారన్నారు. ముందుగా ఫాదర్స్ డే సందర్భంగా మద్దెల ప్రసాదరావు చేత కేక్ కట్ చేశారు. అనంతరం మద్దెల ప్రసాదరావు రాజమణి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొర్యసిస్థుల సంఘం జిల్లా ఛాయంట్ సెక్రెటరీ మద్దెల కల్పన సుకీష్ ఖమ్మం కోర్టు న్యాయవాది మద్దెల సవిన్ కుమార్ దివ్య, సొప్టింగ్ మద్దెల అనిల్ కుమార్ సుజాత పాల్గొన్నారు.

లయన్స్ అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, జూన్ 18 (యదార్థవాది): ఢిల్లీలో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ నాల్గవ రౌండ్ టేబుల్ సమావేశంలో లోకోత్తమ స్పీకర్ ఓం బిర్లా ఇరవై మంది వ్యక్తులు, సంస్థలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 'లోర్ టు రిస్పెర్ ఎన్ఫీ' అవార్డులను బహుకరించినట్లు లయన్స్ క్లబ్ ఇండియా ప్రతినిధులు అదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పీకర్ తన ప్రసంగంలో ప్రపంచంలో భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉందని స్పీకర్ తెలిపారని చెప్పారు. భారత దేశ ఎన్నికలు గురించి ప్రతిపాదన చర్చ జరుగుతోందన్నారు. ఎన్నికల లక్ష్యాలను సాధించేందుకు పార్లమెంటు వేదికపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు. నేడు యువత అన్ని రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తోందన్నారు. ఎన్నికల లక్ష్యాల సాధనకు లయన్స్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ లయన్స్ క్లబ్ దేవాన్నివ్వగా అంతికభాదంలో పని చేస్తోందన్నారు. లయన్స్ క్లబ్ ఆకలి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేపట్టిందన్నారు. భారత దేశంలో 80 కోట్ల మందికి పైగా ప్రజలకు ఆహారం అందించేందుకు ప్రదాని నరేంద్ర మోదీ కృషి చేశారన్నారు. క్యాబరాక్ట్ సమస్యను అధిగమించేందుకు లయన్స్ క్లబ్ మారుమూల గ్రామాల్లో పని చేయడం హర్షనీయం అన్నారు. ఎంపీ మనోజ్ తివారీ మాట్లాడుతూ సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలపై చర్చలు సమయాన కూలమైనవి గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలలో కూడా లయన్స్ క్లబ్ వంటి సంస్థల ముఖ్యమైన పాత్ర పోషించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన నివాణులు ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ సుమంత దత్తా, బిబి మహీంద్రా ఫౌండేషన్ నీతుజ చేతన్ కపూర్, పీపీ, కంట్రీ గ్రూప్ హెడ్ కమ్యూనికేషన్స్ రచన పాండా, పీపీ, సస్టైనబిలిటీ బాయర్, ప్లాటుక్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ స్పెషలిస్ట్ దేవాన్ పాకర్, దబ్బాత్తఎఫ్ ఇండియా విజయ్ కుమార్ రాజు, ఫ్లాన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్స్ ఇంటర్నేషనల్ సాతి మహేజన్, లీడ్, హెల్ప్ సిస్టమ్స్ ఫ్రౌండరింగ్, పాత్ సౌత్ ఏషియా తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

తెలంగాణకు ఆప్ ప్రత్యామ్నాయం

డాక్టర్ దిడ్డి సుధాకర్

హైదరాబాద్, జూన్ 18 (యదార్థవాది): ప్రజలకు ఉచితంగా మంచి విద్య, మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు, విద్యుత్, అవినీతి రహిత పాలన అందిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ భారత దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాజకీయ పార్టీ అని, దేశం మొత్తం విస్తరిస్తున్న ఆప్ తెలంగాణ రాష్ట్రంలోకూడా భవిష్యత్‌లో ఆప్ మాత్రమే చనరీయమైన ప్రత్యామ్నాయం అని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఆప్ సభ్యత్వం పొంది రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో సహకరుంచడంలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో 'మిస్డ్ కాల్' తో ఆప్ సభ్యత్వ నమోదు' పోస్టర్ ను ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర కమిటీ సభ్యులు ఎండి.మజీద్, డా.ఎట్ట పాండు రంగయ్య, డా.సోలొమన్ రాజు, సుభాష్ రాథోడ్, బాబుల్ రెడ్డి, ప్రాషెనవర్ కమిటీ కన్వీనర్ డా. జి.పాంచరత్ లతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆవిష్కరించి, సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు మొబైల్ నంబర్ 8080028080 కి మిస్డ్ కాల్ ఇచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ త్రీయాశీల సభ్యత్వం పొందవచ్చునని చెప్పారు. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి పార్టీలో సభ్యత్వం పొందేందుకు అర్హులు అని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజల జీవితాల్లో ఆప్ చేసిన మార్పును చూసి తెలంగాణ ప్రజలు కూడా ఆసక్తి చూపడం ప్రారంభించారని, అపూర్వ స్పందన వస్తుందని అయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల రోజుల ఆప్ సభ్యత్వ డ్రైవ్‌లో రెండు లక్షల మంది కొత్త సభ్యులను చేర్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, నెల రోజుల పాటు జరిగే సభ్యత్వ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి పట్టణం, గ్రామం సందర్శించి మిస్డ్ కాల్ ఇచ్చిన పౌరులనుండి సభ్యత్వం తీసుకుంటారని అయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న తెలంగాణలో బలమైన సంస్థాగత నిర్మాణాన్ని నిర్మించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఈ సందర్భంగా అయన తెలిపారు. ఈ నియోజకవర్గాల్లో కార్యకర్తలు కూడా ఏర్పాటు చేస్తామని అయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు టి.రాకేష్ సింగ్, జాన్‌వీ, సూర్య, ఆర్.మల్లేష్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతగా పెద్దేముల్ జట్టు

తాండూరు, జూన్ 18 (యదార్థవాది): ఆట ఏదైనా పట్టుదల, కృషి, సమయస్ఫూర్తి, గెలవాలనే తాపత్రయం, ఉంటే ఏ ఆటలోనైనా యువ ఆటగాళ్ళు విజయం సాధిస్తారని తలపండిన ఆటగాళ్లు అంటుంటారు. నిజ జీవితనునే ఆటలో సైతం గెలవాలనే లక్ష్యంతో ఉండి, పైన చూచించిన అంశాలను పాటిస్తే ఎన్నో విజయాలను తప్పనిసరిగా సాధించవచ్చునని మేధావులు తెలుపుతున్నారు. పట్టుం మహేందర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో గత కొన్ని రోజుల నుండి కొనసాగుతుంది. ఫైనల్ క్రికెట్ ఆటల పోటీలు పెద్దేముల్ మండల క్రికెట్ జట్టు, బహ్మదాల్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ తండా క్రికెట్ జట్టు తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హోరా హోరీగా తలపడి, గొప్ప ఆట తీరును ప్రదర్శించాయి. ఆట ముగిసే చివరి క్షణం వరకు ఆట గెలుపు నీదా నాదా అని ఉత్కంఠ భరితంగా ఆట తీరును ఆదారు. చివరి క్షణంలో పెద్దేముల్ క్రికెట్ జట్టు అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచింది. వారి ఆట తీరు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. మారుమూల తండాకు చెందిన మంతన్ గౌడ్ తండా క్రికెట్ జట్టు నియోజకవర్గస్థాయిలో గొప్ప ఆట తీరును ప్రదర్శించి, క్రికెట్ పండితులను, (ప్రేక్షకులను అద్భుతంగా అలరించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎమ్మెల్సీ పట్టుం మహేందర్ రెడ్డి కుమారులు పట్టుం దినేష్ రెడ్డి జయజట్ల ఆటలీరును తిలకించి, జయజట్ల సభ్యులకు అభినందించారు. పీరితోపాటు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, టిఆర్ఎస్ పార్టీ తాండూరు పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, సొప్టిటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తదితరులు క్రికెట్ జయజట్ల సభ్యులకు అభినందించారు.

ఘనంగా మంచినీళ్ల పండగ

అనంతగిరి, జూన్ 18 (యదార్థవాది) తెలంగాణ దళిత్ ఉత్సవాల్లో భాగంగా అదివారం మండల పరిధిలోని అంతనగర్ గ్రామంలో మిషన్ భగీరథ మంచినీళ్ల పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి,ఎంపీటీసీ కరిపా అనుపా భాగ్యర్,కార్యదర్శి సొజన్య వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు హాజరయ్యారు.

చౌటుపల్లిలో టిఫిన్ బైటక్

కమ్మర్పల్లి, జూన్ 18 (యదార్థవాది) నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం చౌటుపల్లి గ్రామంలో మాహేజ్ సంపద్స్ అభియాన్ లో భాగంగా టిఫిన్ బైటక్ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి, రాష్ట్ర కార్యదర్శి పల్లి గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. నియోజకవర్గ కార్యకర్తలతో సామూహికంగా కలిసి తమ వెంట తెచ్చుకున్న టిఫిన్ బాక్స్ లలో టిఫిన్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమరనాథ్ హంతకులను కఠినంగా శిక్షించాలి

చల్లపల్లిలో టీడీపీ నేతల డిమాండ్

చల్లపల్లి, జూన్ 18 (యదార్థవాది): అక్కుల నేపిస్తుంటే అడ్డుకున్నవారిని దారుణంగా హత్యచేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైటిపామల కృష్ణకుమారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో అదివారం సాయంత్రం చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి అమరనాథ్ కు నివాళులు అర్పించారు. వైసీపీ ప్రభుత్వంలో బడుగు బలహీనవర్గాలపై దాడులు జరగటం సాధారణంగా మారిందనీ, హంతకుల్లో వైసీపీ నేత ఉండటం అధికారపక్షం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాలెంపాటి త్రీనివాసరావు, టీడీపీ నేతలు సిదమహంతి దిబిష్ కుమార్, కొదాలి మురళి, టీడీపీ అనుబంధ సంఘాల రాష్ట్ర నేతలు మోర్ల ప్రసాద్, జల్లూరి ప్రసాద్, రావి బిట్టి, చండ్ర వెంకటేశ్వరరావు, వార్డుసభ్యులు బళ్ల వాసు, షేక్ సిలార్, పార్టీనేతలు తాతా ప్రసాద్, గోపాల చంది, మేమిల హరిక్రిష్ణ, అనగాని నాగేశ్వరరావు, బెల్లంకొండ అర్జునరావు, గుడివాక పుండరీకాక్షుడు, పైటిపామల రాజేంద్ర, దొక్కు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

బాపునగర్ లో ఉచిత యోగ శిబిరం

ఎదులపల్లి, జూన్ 18 (యదార్థవాది) ఎదులపల్లి మండలము లోని బాపునగర్ లో జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రేపటి నుంచి బాపునగర్ యోగ సెంటర్ లో ఉచిత యోగ శిబిరం నిర్వహిస్తున్నము. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ రాగలరని, సమయం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని, సద్గురియోగం చేసుకోవాలని యోగ శిక్షకులు నూర కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.